



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

మంగళవారం 6, జనవరి, 2026


- అధికారుల పర్యవేక్షణ వైఫల్యం
- స్కూల్ యాజమాన్యాల నిర్లక్ష్యం
- పిల్లల ప్రాణాల మీదకు తెస్తున్న వైనం
- తల్లిదండ్రుల గుండెల్లో గుబులు

# స్కూల్ బస్సు ప్రమాద ఘటనపై బాధ్యులు ఎవరు..?




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో త్యాగాలు చేసి మంచి చదువు తోనే అది సాధ్యమని కలలు కనే తల్లిదండ్రులు ఎంతటి ఖర్చు కైన వెనకడకుండా మంచి స్కూల్ లో చేర్పించాలని ఆశపడతారు. వారి ఆశలపై నీళ్లు చల్లుతున్నారు కొందరి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు. మార్కులు, ర్యాంకులు కోసం విద్యార్థులను రుద్దే పాఠశాలల యాజమాన్యాలు వారి భద్రత విషయంపై తేలిగ్గా తీసుకుంటున్నాయి. ఇటీవల మండలంలో జరిగిన స్కూల్ బస్ బోల్తా ఘటన తల్లిదండ్రుల గుండెల్లో భయం పుట్టిస్తుంది. తల్లి దండ్రులు ఆశలను నిలబెట్టవలసిన ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

2లో



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

2లో..

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, జనవరి- 05: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. సత్తుపల్లి పట్టణం కాకర్లపూడి సర్కిల్ దాటిన తర్వాత ఉన్న ఆర్ఆర్ చైన్ సెంటర్ వల్ల చుట్టుపక్కల నివసించే ప్రజలకు దుర్గంధంతో అనేక ఇబ్బందులు ఎదురవు తున్నాయని, అక్కడి నుంచి చైన్ సెంటర్ తరలించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,




పెనాల్టీల మాఫీకి యత్నించిన ఘటనపై

## సిబిఐ విచారణ నిర్వహించాలి

- ప్రధాన కార్మిక సంఘాల డిమాండ్
- సింగరేణిలో ఓవర్ బర్డెన్ కాంట్రాక్టర్లపై విధించిన పెనాల్టీలు
- యాజమాన్యం విధించిన పెనాల్టీలు రికవరీ చేసిందా!?.
- రచ్చ రచ్చ అవుతున్న ఇందారం ఓపెన్ కాస్ట్‌లో జరిగిన అంశం

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికి చెందిన ఓపెన్ కాస్ట్ బొగ్గు గనులకు సంబంధించి ఓవర్ బర్డెన్ కాంట్రాక్టర్లపై యాజమాన్యం విధించిన పెనాల్టీలకు సంబంధించి వచ్చినా ఆరోపణలపైఁ సిబిఐ విచారణ జరిపించాలంటూ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

2లో




భారత కమ్యూనిస్టు పార్టీ

## నూరేళ్ల చరిత్ర

- ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవ సభకు ఉప్పెనలా ఎరుపెక్కి కదలిరండి
- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

2లో

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ముగింపు వేడుకలు ఈనెల జనవరి 18వ తేదీన ఖమ్మంలో 5 లక్షల మందితో జరుగు బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ పురిటి గడ్డైన ఆళ్లపల్లి మండలం నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున ఖమ్మం తరలిరావాలని,ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న పార్టీ ఒక సిపిఐ పార్టీ మాత్రమేనని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా పిలుపునిచ్చారు.




2లో

## రోజు రోజుకు పెరుగుతున్న కేసులు

- హెచ్ఐవీ నియంత్రణపై దృష్టి ఏది?
- సురక్షతం కాని లైంగిక సంబంధాలే ప్రధాన కారణం
- అవగాహన కల్పించడంలో వైద్య ఆరోగ్యశాఖ విఫలం

**తిరుమలయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** ఆర్థిక స్థోమత లేక కొందరు... అవగాహన లేక మరికొందరు... లైంగిక సంబంధాల ద్వారా ఇంకొందరు.. ఇలా ఒక్కొక్కరు ఒక్కో కారణంతో ఎయిడ్స్ వ్యాధి బారిన పడుతున్నారు. గ్రామాలలో చాప కింద నీరులా హెచ్ఐవీ విజృంభిస్తుంది . అయితే ఈ వ్యాధి విస్తృతంగా వ్యాపిస్తుండగా, రోజు రోజుకు కేసులు పెరుగుతూనే ఉన్నాయి.

# స్కూల్ బస్సు ప్రమాద ఘటనపై బాధ్యులు ఎవరు..

మొదటి పేజీ తరువాయి

కాసుల కక్కుర్తి తప్ప ప్రైవేట్ స్కూలు నిర్వహణలో ప్రభుత్వ విధి విధానాలను తుంగలో తొక్కి పిల్లల ప్రాణాలతో చెలగాటమాడు తున్నాయి కొన్ని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు. ఇందుకు రెండవ తేదీన జరిగిన వివేకానంద స్కూల్ బస్సు బోల్తా ఘటన సాక్ష్యంగా నిలిచింది. తక్కువ ఖర్చుతో పోతుందని ఫిట్నెస్ లేని బస్సులు, అనుభవం, బాధ్యత లేని తాత్కాలిక డ్రైవర్ల ను పెట్టి భావి భారత పౌరుల ప్రాణాల మీదకు తెచ్చింది. పెనుబల్లి మండలంలో గణేష్ పాడు గ్రామ శివారులో కాలువలో రెండవ తేదీ శుక్రవారం మొద్దులగూడెం శ్రీ వివేకానంద విద్యాలయం 120 మంది చిన్నారులతో ముద్దులగూడెం స్కూల్ నుండి బయలుదేరిన బస్సు స్కూల్ బస్సు బోల్తా పదుల సంఖ్యలో చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. 17 మంది విద్యార్థులు బీరేపల్లిలో దిగగా పెనుబల్లి మండలానికి సంబంధించిన 103 విద్యార్థులతో గణేష్ పాడు వద్ద కాలువలో బోల్తా పడింది. ఘోర ప్రమాదం జరిగిన నీళ్ల లేకపోవడం, బోల్తా పడిన బస్సు లోని పిల్లలకి ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ఏ దేవుడో రక్షించాడని తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనతో సంబంధిత అధికారుల వైఫల్యం, పిల్లల భద్రతపై తల్లిదండ్రులకు భరోసా కల్పించాల్సిన స్కూల్ యాజమాన్యాల వైఖరిని తల్లిదండ్రులు తప్పుపడుతున్నారు. ఈ ఘటనతో సాయంత్రం పిల్లలు ఇంటికి చేరేవరకు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**రెవెన్యూ అధికారుల నివేదిక**

43 మంది ప్రయాణించాల్సిన బస్సులు 120 మంది పిల్లల్ని కుక్కి ముద్దుల గూడెం స్కూల్ నుండి శుక్రవారం సాయంత్రం బయలుదేరిన బస్సు బీరపల్లిలో 17 మంది విద్యార్థులను దించి 103 మందితో బయలుదేరిన బస్సు బోల్తా పడి ప్రమాదానికి గురైంది. ఈ ఘటనపై విచారణ చేపట్టిన రెవెన్యూ అధికారులు చింతగూడెం నుండి 41 మంది, కేవం బంజర్ నుండి ఇద్దరు, కొత్తగా రాయగుడి నుండి ఒకరు, కుప్పెనగుంట్ల నుండి 21, ఎల్ ఎస్ బంజరు7, మరలకుంట విద్యార్థులు 26 మంది, మొత్తం 103 మంది విద్యార్థులు ప్రమాదం జరిగిన బస్సులో ఉన్నారు. ఇద్దరు టీచర్లు కూడా బస్సులో ఉన్నారు. బాధిత చిన్నారుల తల్లిదండ్రులను కలిసిన రెవెన్యూ అధికారులు నివేదికను తయారుచేసి సబ్ కలెక్టర్ కి సమర్పించనున్నారు.

**పిల్లలకు అనుకోనిది జరిగితే బాధ్యత ఎవరిది**

గాయాలతో బయటపడ్డ చిన్నారులకు అనుకోనిది జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని బాధ్యత తల్లితండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఫిట్నెస్ లేని బస్సు, మద్యానికి అలవాటు పడి అనుభవ లేని డ్రైవర్లను నియమించడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనతో పూర్తిగా అధికారుల వైఫల్యం, బాధ్యతారాహిత్యం వల్లనే ఈ ప్రమాదం సంభవించినట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరిగిన రెండు మూడు రోజులు అధికారులు హడావుడి చేసి చేతులు దులుపుకుంటున్నారన్న అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిపై ఏ విధమైన చర్యలు వుంటాయో చూడాలి మరి....

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి





మున్సిపల్ కమీషనర్‌కు రాస్తూ పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ధంసలాపురం గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్వాసితులు రాంప్ 3 ఎంట్రీ, ఎగ్జిట్ దగ్గర ఉన్న ప్లాట్ లకు దారి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పిడి ఎన్.హెచ్.ఏ.ఐ. కు రాస్తూ బంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన సాధన సుబ్బమ్మ తన కుమారుడు మోసం చేసి చివరిగా మిగిలి ఉన్న 30 గుంటల భూమి బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని, పొలం తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డి.ఎల్.ఎస్.సి. సెక్రెటరీ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఏడవ డివిజన్ శ్రీకృష్ణ నగర్ లో పందుల బెడద తీవ్రంగా ఉందని, తగు చర్యలు తీసుకోవాలని శ్రీకృష్ణ నగర వాసులు దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం 16వ డివిజన్ కు చెందిన ఎం. నర్సింహా రెడ్డి ధంసలాపురం గ్రామం దగ్గర కొత్తగా నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే పక్కనే ఉన్న తన పొలంలోకి వెళ్ళే దారి ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ . శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# పెనాల్టీల మాఫీకి యత్నించిన ఘటనపై సిబిఐ విచారణ నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

ఈ విషయంపై జరిగిన సంఘటనలు వెలుగులోకి రావడంతో యాజమాన్యం సరిదిద్దుకునేందుకు నానా తంటాలు పడుతున్నట్లు తెలుస్తోంది. ఇందారం ఓపెన్ కాస్ట్ గని లో ఓవర్ బర్డెన్ కాంట్రాక్టర్ అవినీతికి ఆస్కారమిచ్చిన సింగరేణి యాజమాన్యం లోని కొంతమంది ఉన్నతాధికారుల ప్రోద్బలంతో కాంట్రాక్టర్ కు విధించిన పెనాల్టీలను మాఫీ చేయించే ప్రయత్నాలు జరిగినట్లు వెలుగులోకి వచ్చింది. ముఖ్యంగా ఇందారం ఓపెన్ కాస్ట్ బొగ్గు గని ఓపెన్ కాస్ట్ కాంట్రాక్టర్ ఏ కాకుండా సత్తుపల్లి లోని జేవిఆర్ఓసి ఓపెన్ కాస్ట్ బొగ్గు గని ఓవర్ బర్డెన్ కాంట్రాక్టర్, అలాగే కొత్తగూడెం ఏరియాలోని వీకే సెవెన్ ఓపెన్ కాస్ట్ బొగ్గు గని ఓవర్ బర్డెన్ కాంట్రాక్టర్ పై కూడా విధించిన పెనాల్టీలు మాఫీ చేసేందుకు కొంతమంది అధికారులు ప్రయత్నించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయం ఇప్పటికే తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ( టీబీజీకేఎస్ ) అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జేబీసీసీ సభ్యులు మంద నరసింహారావు తోపాటు హెచ్ఎంఎస్ నాయకులు కూడా సిబిఐ చే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా ఇందారం ఓపెన్ కాస్ట్ లో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని, ఇందారం ఓపెన్ కాస్ట్‌లో ఓవర్ బర్డ్ కాంట్రాక్టర్ అవినీతికి ఆస్కారమిచ్చిన సింగరేణి యజమాన్యం లోని కొంతమంది ఉన్నతాధికారుల ప్రోత్సాహంతో కాంట్రాక్టర్కు వేసిన పెనాల్టీని మాఫీ చేయించేందుకు తీవ్ర ప్రయత్నాలు జరిగినట్లు వెలుగులోకి వచ్చిన అంశం యావత్ సింగరేణిలోనే కలకలం రేపుతోంది.అయితే సిబిఐ ఎంక్వయిరీ నిర్వహించి బాధ్యులపై కఠిన శిక్ష విధించాలని సర్వత్ర డిమాండ్ వినిపిస్తుంది. సింగరేణి సంస్థలో గతంలోనే అనేక అవకతవకలు ముఖ్యంగా డీజిల్ కుంభకోణం, గ్రేడ్ కుంభకోణం, లీడు కుంభకోణం, బొగ్గు కుంభకోణం, ఇసుక కుంభకోణం, పర్చేజ్లలో కుంభకోణాలు అనేకం జరిగిన వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కిందిస్థాయి వారిపైనే తూతూ మంత్రంగా చర్యలు తీసుకొని సమస్యను పక్కదారి పట్టించారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అంతేగాక ఆ కుంభకోణాలను బుట్ట దాకలు చేసిన చరిత్ర సింగరేణికి ఉన్నదని, అనేక విజిలెన్స్ కేసులలో బయటపడ్డ వాటిని కనుమరుగు చేసిన చరిత్ర కూడా ఉన్నతాధికారులకు ఉన్నదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా గత పది సంవత్సరాలుగా సింగరేణిలో జరుగిన అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరిపి సింగరేణిని రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని కార్మిక వర్గం, కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు. సింగరేణిలో ఇప్పటికే కొత్త బొగ్గు బ్లాకులు రాక, తీసిన బొగ్గు, కరెంటు పైసలు రాక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో కుంభకోణాల పేరుతో కంపెనీ డబ్బులు అక్రమ మార్గంగా లూటీ చేయటం వల్ల సింగరేణి సంస్థ మనుగడకే ప్రమాదకరంగా మారే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సమగ్ర దర్యాప్తు జరిపి ఇలాంటి కుంభకోణాలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని సింగరేణి రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు డిమాండ్ చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న కిందిస్థాయి కార్మికులు కానీ ఉద్యోగులు కానీ చిన్న తప్పు చేసిన వారిని ఏదో రూపంలో శిక్షలు వేసే యాజమాన్యం ఇందారం, వికేసెవెన్, సత్తుపల్లి జేవిఆర్ఓసిలకు సంబంధించి సంఘటనలపై నేటికీ నోరు మెదపకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని సర్వత్ర వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి.

# భారత కమ్యూనిస్టు పార్టీ నూరేళ్ల చరిత్ర

మొదటి పేజీ తరువాయి



సిపిఐ ప్రచార జాతలో భాగంగా సోమవారం మర్కోడు నుండి అనంతోగు వరకు సిపిఐ పార్టీ కార్యకర్తలు సుమారు 200 బైకులతో భారీ ర్యాలీతో ప్రచార జాత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి కొమరం హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ నూరేళ్ల చరిత్రలో అలుపెరగని పోరాటాలు చేసి అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. పదవులు ఉన్నా లేకున్నా ఎప్పటికీ ప్రజలతోనే మమేకమై వారి సమస్యలను పరిష్కరించేందుకు ఉద్యమించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఎన్నో పార్టీలు పుట్టాయని అలానే కాలగర్భంలో కలిసిపోయాయని కానీ ప్రజాధరణతో వందేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు. అనేక రాష్ట్రాల్లో సాయుధ పోరాటాలు, దేశవ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ కి మాత్రమే ఉందన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాటంలో అగ్రభాగాన నిలిచి అనేక త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ మాత్రమే, కార్మిక విద్యార్థి రైతు మహిళా వ్యవసాయ కార్మిక యువజన, అనేక ప్రజా సంఘాల నిర్మించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించారు. ఈ దశాబ్ద కాలంలో దేశ సమైక్యత కోసం ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఎన్నో త్యాగాలు ఎంతోమంది అమరవీరుల రక్తార్పణంతో ప్రజల కోసం పోరాటాలు నిర్వహించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో 3000 గ్రామాలలో భూస్వాముల దొరల ఆగడాల నుంచి ప్రజల విముక్తి కల్పించి భూమిలేని పేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన మహత్తర చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో లక్షలాదిమందితో బహిరంగ సభ జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం,కల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వర్మ అజిత్, అధ్యక్షులు ఎస్కే సాహిద్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల మల్లికార్జున్, జిల్లా సమితి సభ్యులు గొగ్గెల కృష్ణ, మండల సహాయ కార్యదర్శులు నరెడ్ల రాంబాబు, వజ్జ పగడయ్య, ఎస్ కే రహీం, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సమ్మయ్య, డీకొండ మల్లేష్, కుంట సహదేవ్, నరేష్ శివ, రేసు సురేందర్,గుంతోజు శివ,మద్దెల వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ,కల్లీ భద్రయ్య,రేసు వెంకన్న, వగలబోయిన రమేష్, తాళ్లపల్లి రమేష్,మాజీ జెడ్పిటిసి గొగ్గెల లక్ష్మ, పెద్ద వెంకటాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ వజ్జ ఉమా,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోజు రోజుకు పెరుగుతున్న కేసులు

మొదటి పేజీ తరువాయి

అదే స్థాయిలో మరణాలు కూడా సంభవిస్తున్నాయి. ఈ వ్యాధి ప్రధానంగా సురక్షితం కాని లైంగిక సంబంధాలే ఇందుకు మూలకారణంగా నిలుస్తోంది. కానీ ప్రభుత్వం వ్యాధి నియంత్రణ, నిర్మూలన కోసం దృష్టి పెట్టడం లేదు. అందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతోంది. దీంతో వ్యాధి సోకిన వ్యక్తులు చనిపోవాల్సిన దుస్థితి ఎదురైంది.లైంగిక సంబంధాలే ప్రధాన కారణం...హెచ్ఐవీ వ్యాధి సోకేందుకు ప్రధానంగా లైంగిక సంబంధాలే ప్రధాన కారణంగా వైద్యులు చెబుతున్నారు. గతంలో పట్టణ ప్రాంతాలకే పరిమితమైన ఈ వ్యాధి నేడు గ్రామీణ ప్రాంతాలను సైతం కుదిపేస్తున్నది. ఎక్కువ శాతం గ్రామీణ యువకుల్లో ఈ వ్యాధిని గుర్తిస్తున్నారు. రక్తమార్పిడి వలన 5 శాతం నిర్ధారణ అవుతుండగా, మిగతా 95 శాతం సురక్షితం కాని లైంగిక సంబంధాల ద్వారా హెచ్ఐవీ బాధితులు పెరుగుతున్నారు. చనిపోయే వారు కూడా ఎక్కువే... మందులు సరిగ్గా వాడకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇప్పటి వరకు వేలాదిమంది చనిపోతున్నారు . అవగాహన లోపం, సురక్షితం కాని లైంగిక సంబంధాలు కొనసాగించడం, మందులు సరిగ్గా వాడకపోవడం వల్లనే ఈ మరణాలు సంభవిస్తున్నాయి. వీరంతా సమాజానికి భయపడి వ్యాధిని నిర్ధారణ చేసుకోవడం లేదు. అంతేకాకుండా వ్యాధి ఉన్నప్పటికీ మందులు వాడకపోవడం, నిర్లక్ష్యం చేయడం వలన ప్రాణాలు కోల్పోతున్నారు.వాస్తవానికి సరైన సమయంలో ఏఆర్‌టీ మందులు వినియోగించడం వలన ఒక సాధారణ మనిషిలాగే జీవించవచ్చు. కానీ దానిపై అవగాహన లేకపోవడం, సమాజానికి భయపడి పరీక్షలు చేయించుకోకపోవడం వలన లోలోపలే కుమిలిపోయి అనారోగ్యం బారిన పడి చనిపోతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని చెట్టుపల్లి గ్రామానికి చెందిన పెరక రామకృష్ణ (34) ఆదివారం రాత్రి సుమారు 8 గంటల ప్రాంతంలో చెట్టుపల్లి నుండి శంభుని గూడెం తన జీపులో వెళుతున్న క్రమంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గుంతలో పల్టీ పడింది. దీంతో రామకృష్ణ మృతి చెందాడు. కొమరారం ఎస్సై పఠాన్ నాగుల్ మీరా సంఘటన స్థలిని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య ఒక కూతురు ఉన్నారు. రామకృష్ణ మృతితో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# గిరిజన గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశాలకు, 6 నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కుమారి ఎస్.హేమలత ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణ గత నెల 11వ తేదీనే ప్రారంభమైందని జనవరి 21 వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష రుసుము రూ.100 ఆన్లైన్లో చెల్లించి దరఖాస్తు చేయాలని సూచించారు. ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఎంపిక చేసిన పరీక్ష కేంద్రాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్షలు నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు టిజి సెట్.సి.జి.జి.జిఓవి.ఇన్ పరిశీలించాలని ప్రిన్సిపాల్ హేమలత కోరారు.

# ఘనంగా అంతర్జాతీయ ఫోటో గ్రాఫర్ క్లాసిక్ షరీఫ్ 53వ జయంతి వేడుకలు

**అన్నదానం నిర్వహించిన మిత్రులు..**



**భద్రాచలం ఆర్ సి,సూర్య (మేజర్న్యూస్)-** భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాల సహజ సౌందర్యాన్ని తన కెమెరాలో బంధించి, ప్రపంచానికి పరిచయం చేసిన అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన ఫోటోగ్రాఫర్ క్లాసిక్ షరీఫ్ 53వ జయంతి సందర్భంగా ఆయన మిత్రులు భద్రాచలంలోని స్థానిక అంబేడ్కర్ సెంటర్లో అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో కొనసాగుతున్న "వీల్స్ ఆన్ ఫ్రీ మీల్స్" సేవా కార్యక్రమంలో భాగంగా ఈ అన్నదానం కార్యక్రమాన్ని వీరి సహాయ సహకారాలతో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వందలాది నిరుపేదలు, ప్రయాణికులు భోజనం స్వీకరించి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మిత్రులు జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రంజిత్ నాయక్ భూక్యా, కొప్పుల మురళి మాట్లాడుతూ తమ మిత్రుడు క్లాసిక్ షరీఫ్ అకాలమృతి చెందడం తమకు తీరని లోటుగా మారిందని, ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు. షరీఫ్ జీవితం కళకే కాదు, మానవ సేవకూ అంకితమైందని గుర్తు చేస్తూ, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ సేవలో ముందుండేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షుడు కమల రాజశేఖర్, కార్యదర్శి సిద్ధారెడ్డి, క్లబ్ సభ్యులు భీమవరపు వెంకట్ రెడ్డి, బాలానర్స రెడ్డి, డా. కృష్ణ ప్రసాద్, జిందా, మమతా, సంతోష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మాధ శ్రీరాములకు విశ్వజనని స్వర్ణ నంది అవార్డు



**కొత్తగూడెం టౌన్ సూర్య (మేజర్ న్యూస్) -** స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ సేవలందిస్తున్నకొత్తగూడెం పట్టణానికి చెందిన మాధ శ్రీరాములు కు విశ్వ జనని ఫౌండేషన్ వారి స్వర్ణ నంది అవార్డును ప్రధానం చేశారు. విజయవాడ హనుమాన్ నగర్ లో జరిగిన స్వర్ణ నంది అవార్డు కార్యక్రమంలో శ్రీరాములు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ చైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందం, హై కోర్ట్ అడ్వకేట్ ఎల్ యన్ ప్రసాద్, సినీ యాక్టర్ బాలాజీ, శ్రీశ్రీశ్రీ త్రిదండి భక్తి సుందర్ మంగల్ మహారాజ స్వామీజీ గౌడియామటం మంగళగిరి వారు పాల్గొన్నారు.

# అక్రమానికి అడవిని అమ్మేశారు

- కాసుల కక్కుర్తికి వన్య ప్రాణులను చంపేశారు
- మామూళ్ల మత్తులో అటవీ అధికారులు
- జలపాతాలు ఇప్పుడు గుర్తుకు వచ్చాయా
- ఇసుక మాఫియాకు అండగా ఉన్న అధికారులను వదిలిపెట్టం
- వందలాది గిరిజనులతో ఎఫ్ డి ఓ కార్యాలయాన్ని దిగ్బంధిస్తాం
- అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ



**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-** పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరు ఏరియాలో అటవీశాఖ అధికారుల ఆగడాలకు అడ్డులేకుండా పోతోందని..అటవీ భూములను అక్రమంగా అమ్ముకుంటున్నారని...వన్యప్రాణులకు రక్షణ కల్పించాల్సిన అధికారులు కాసుల కక్కుర్తికి అడవులను ధ్వంసం చేస్తున్న వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ డిమాండ్ చేశారు. సోమవారం మణుగూరులోని రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో ఆమె మాట్లాడారు.ఇసుక అక్రమార్కుల కోసం అడవిని అమ్మేస్తూ ఉంటే చూస్తూ ఊరుకోమన్నారు.మండలంలోని గనిబోయిన గుంపులో అటవీ భూమికి అక్రమంగా పట్టాలు ఎలా సృష్టించారో అటవీశాఖ అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. అటవీ భూముల అమ్మకాల వెనుక ఎంతటి వారున్న..వారి వెనుక ఎంతమంది అధికారుల హస్తం ఉందో అన్నీ బయటకు వస్తాయన్నారు. అటవీ భూములకు దొంగ పట్టాలు పుట్టించిన వారితో పాటు ఇందుకు సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని అటవీ భూములను వెంటనే ప్రభుత్వశీ స్వాధీనం చేసుకోవాలన్నారు. ఇసుక లారీల వల్ల గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్న యుద్ధప్రాతిపదికన ఇసుక లారీల కోసం సహజ సిద్ధమైన అడవిని నరికి చెక్ పోస్టు ఏర్పాటు చేసి లారీల దగ్గర డబ్బులు వసూళ్లు చేసిన ఫారెస్ట్ అధికారులపై అటవీ సెక్షన్ల క్రింద వారిని శిక్షంచాలని సరోజ డిమాండ్ చేశారు. అనుమతులు ఉన్నాయంటూ స్థానిక అధికారులు మామూళ్ల మత్తులో అడవిని నాశనం చేశారని ఆరోపించారు. అడవిని కాపాడాల్సిన అటవీ రక్షణ అధికారులు అడవినే భక్షస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఇసుక ర్యాంపులకు అనుమతులున్నాయని చెప్పిన అధికారులు ఆ తరువాత జలపాతాలకు దారి అంటూ గేట్లు పెట్టి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆమె ఆరోపించారు.నరికిన చెట్లకు, నిర్మించిన రోడ్లకు సంబంధించిన అన్ని అనుమతులను ప్రజల ముందుంచాలని స్పష్టం చేశారు.ఈ వ్యవహారంపై రాష్ట్ర అటవీ ఉన్నతాధికారులను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ను ఆశ్రయించి అక్రమాలకు పాల్పడిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పోరాటం ఆగదని పూనెం సరోజ స్పష్టం చేశారు. గనిబోయిన గుంపులోని బడా బాబులకు ధారాదత్తం చేసిన అటవీ భూమిని నిరుపేద గిరిజనులకు పంచాలన్నారు.ఇసుక కాంట్రాక్టర్ల దగ్గర తీసుకున్న ముడుపుల వ్యవహారం బయటకు వస్తుందని అటవీశాఖ అధికారులు జలపాతాలకు దారి అని బోర్డు పెట్టి గేట్లను ఏర్పాటు చేసి..అక్రమాన్ని సక్రమం చేసేశీదుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆమె అన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే వందలాదిగా గిరిజనులతో మణుగూరు ఎఫ్డీఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సరోజ హెచ్చరించారు. సమావేశంలో సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఎండి. షబానా, రెడ్డిబోయిన రేణుక, సౌజన్య డాకూరి, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పని చేయాలి

**జాతీయ కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**





**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)-** ఏడూళ్ల బయ్యారం వేదికగా ఈ నెల 7 వ తేదీ నుండి 11వ తేదీ వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న 69 వ అండర్-17 బాలుర జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు.సోమవారం ఏడూళ్ల బయ్యారం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూలులో జరుగుతున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీల ఏర్పాట్లను పరిశీలించారు.ఇక్కడే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించామని, అదే విధంగా జాతీయ కబడ్డీ పోటీలు నిర్వహించుకోవడం జిల్లాకే గర్వకారణమన్నారు. అనంతరం ఎంఈఓ లు,హెచ్,ఎం,లు,పి డి లతో సమావేశం నిర్వహించారు.వివిధ రాష్ట్రాల నుండి వస్తున్న క్రీడాకారులకు, అతిథులకు ఏర్పాట్లు చేయాలని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పని చేయాలని కోరారు.

# మాలలు రాజకీయాల్లోకి రావాలి



జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** మాలలు రాజకీయాల్లోకి వచ్చి, రాజకీయాల్లో రాణించాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. సోమవారం పట్టణంలోని కొమరం భీం భవన్ లో మాలల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఆర్ఎస్ఎస్ మతోన్మాద బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్రలు చేస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం త్వరలోనే ప్రజాస్వామ్యం స్థానంలో మనువాదాన్ని ప్రవేశ పెట్టడానికి ప్రయత్నం చేస్తోందన్నారు. బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కొల్లగొట్టి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడానికి ప్రాధాన్యత ఇస్తుందని విమర్శించారు. ప్రతీ ఒక్కరూ రాజ్యాంగాన్ని చదవాలని, ఈదేశంలో మనల్ని కాపాడుకున్నది భారత రాజ్యాంగమేనన్నారు. ఈ కార్యక్రమంలో మాలల ఐక్య వేదిక కన్వీనర్ రిటైర్డ్ ఇంజనీర్ బరగడి దేవదానం,కో-కన్వీనర్ సింగరేణి రిటైర్డ్ జీ.ఎం.శనగ వెంకటేశ్వర్లు,అడ్వకేట్ డి.శోభారాణి,మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్, రమణమూర్తి, ఇన్నయ్య,రిటైర్డ్ మండల విద్యాశాఖధికారి ఫ్రాన్సిస్,రిటైర్డ్ ప్రిన్సిపాల్ గుర్రం లక్ష్మయ్య, వి.శ్రీనివాస్ రావు,అసిస్టెంట్ ప్రొఫెసర్ బలరాం, ప్రిన్సిపాల్ దాసరి రమేష్, జూనియర్ లెక్చరర్ వరద ప్రభాకర్,రిటైర్డ్ ఉద్యోగులు శనగ స్వామి, గడ్డం రాఘనబాబు, వ్యాపారవేత్తలు ఇస్సాక్, ఉండేటి శాంతివర్ధన్, ప్రైవేట్ ఉద్యోగస్థులు ఎం.వి.రమణ, పంతగానిరాజశేఖర్, పోతురాజు బాబు, ఎస్.కమలాకర్, నామ ప్రసాద్, దుమల మధు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లలు దాటిన ఏడూళ్ల బయ్యారం కీర్తి

**జాతీయ కబడ్డీ పోటీలకు ఆతిథ్యం**

**ఏర్పాట్లలో నిమగ్నమైన విశ్వ భారత్ రెడ్డి**





**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)**-స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 69వ అండర్-17 బాలుర జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు ఈ నెల 7 నుండి 11 వ తేదీ వరకు ఏడూళ్ల బయ్యారం గ్రామంలో జరగనున్నాయి. ఇప్పటికే రాష్ట్ర స్థాయి బాలురు, బాలికల కబడ్డీ పోటీలను విజయవంతంగా నిర్వహించారు. అదే రీతిలో జాతీయ కబడ్డీ పోటీలతో ఏడూళ్ల బయ్యారం కీర్తి ఎల్లలు దాటింది. సంక్రాంతి పండుగ కూడా రానున్న నేపథ్యంలో బయ్యారం గ్రామంలో ముందే పండుగ వాతావరణం కనిపిస్తోంది. ఏడూళ్ల బయ్యారం గ్రామం నుండి అనేక మంది దేశ, విదేశాలలో స్థిరపడిన వారి సంఖ్య ఎక్కువే.దీంతో ఎప్పటికప్పుడు వివిధ దేశాల్లో వుండే ఏడూళ్ల బయ్యారం వాసులు ఇక్కడ జరిగే రాష్ట్ర, జాతీయ కబడ్డీ పోటీల వివరాలను తెలుసుకుంటున్నారు. తమ సొంత గ్రామంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను ఏర్పాటు చేయడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను దగ్గరుండి ఏర్పాట్లను పరిశీలించిన కంది ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ కంది సుబ్బారెడ్డితో పాటు అమెరికాలో స్థిరపడిన ఆయన కుమారుడు కంది విశ్వ భరత్ రెడ్డి జాతీయ కబడ్డీ పోటీలను గత వారం రోజులుగా పర్యవేక్షిస్తున్నారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చే క్రీడాకారులకు, అతిథులకు, అధికారులకు, క్రీడాభిమానులకు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.

# బ్యాంకులు సరైన భద్రతను ఏర్పాటు చేసుకోవాలి : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)**- బ్యాంకు అధికారులు తమ తమ బ్యాంకులకు సంబంధించి పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏటిఎంలలో జరుగుతున్న చోరీలు, బ్యాంకులలో జరుగుతున్న దొంగతనాలను ఉద్దేశించి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. అలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు బ్యాంకుల లోపల, వెలుపల అన్ని ప్రదేశాలలో సీసీ_మెరాలను ఏర్పాటు చేసుకుని, నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూసుకోవాలని సూచించారు. బ్యాంకులలో ఉండే సెక్యూరిటీ అలారం ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఏటీఎంలలో నగదును లోడ్ చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, అక్కడ సీసీ_మెరాలు నిరంతరం పనిచేసేలా ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని సూచించారు. ఏటీఎం ల వద్ద సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకోవడం ఉత్తమమని తెలిపారు. సామాజిక బాధ్యతతో భాగంగా సైబర్ క్రైమ్స్ పై బ్యాంకుల తరపు నుండి కూడా జిల్లా ప్రజలకు నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందులో భాగంగా కరపత్రాలను, పోస్టర్లను తయారుచేసి ముఖ్యమైన ప్రదేశాల్లో అతికించాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడి నగదును కోల్పోయిన బాధితులకు నేరగాళ్ల అకౌంట్లలో ఫ్రీజ్ చేయబడిన నగదును త్వరితగతిన వారికి అందేలా పోలీస్ శాఖతో సమన్వయం పాటిస్తూ చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# వెనిజులా దేశంపై అమెరికా దురాక్రమణ యుద్ధాన్ని నిలిపివేయాలి

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం**



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్) -** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో వెనిజుల దేశంపై అమెరికా అర్ధరాత్రి పూట యుద్ధం చేయడానికి తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ క్రమంలో సోమవారం గండుగులపల్లి, దమ్మపేటలో అమెరికా అధ్యక్షుడు ట్రంపు దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ నిరసన తెలియజేసారు.ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ అమెరికా దేశం వెనుకబడ్డ దేశాలపై, అధిక ఖనిజాలు ఉన్న, చమురు సంపద ఉన్న వెనిజులని ఆక్రమించడం కోసం సంపదపై ఆధిపత్యం కోసమే దాడులను చేస్తూ యుద్ధాలకు పాల్పడుతోం దన్నారు. ప్రపంచాన్ని తన గుప్పెట్లో పెట్టుకోవడానికి చేస్తున్న సామ్రాజ్యవాదం ప్రత్యేకంగా పోరాడాలని, వెనుజుల దేశ అధ్యక్షుడు నికోలాస్ మధురో, తన భార్యను అమెరికా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సామ్రాజ్యవాదం నశించాలని, ప్రపంచ ఆధిపత్యానికి వ్యతిరేకంగా వెనుజుల ప్రజల కు అండగా నిలబడదామన్నారు. అలాగే భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా స్పందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బండి ఆదినారాయణ, కేసరి వెంకటేష్, పద్దం జోగయ్య,పండూరి వీరబాబు, కాక లక్ష్మడు, శ్రీరామ్ మూర్తి, కిరణ్,శీలం మార్కండేయులు, పిచ్చయ్య, గంగాధర రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

**గ్రామ పంచాయతీ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన ఏఐకేఎంఎస్**



**గుండాల, సూర్య (మేజర్‌న్యూస్)**- మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం (ఎంఎన్ఆర్జిఇఎస్)ను కేంద్ర ప్రభుత్వం యధావిధిగా కొనసాగించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్)రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు సోమవారం గుండాల మండలం కాచనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సర్పంచ్ జరుపుల కిషన్, కార్యదర్శి మల్లేష్ లకు వినతిపత్రం అందజేశారు.ఎంఎన్ఆర్ఈజియస్ పథకాన్ని రద్దుచేసి దాని స్థానంలో విబిజీ రామ్‌జీ పథకాన్ని తీసుకురానుందని పేర్కొన్నారు. దీనితో ఉపాధి హామీ పనులను తగ్గించి కూలీలకు ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తున్నారని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించే విధంగా గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు అటికం శేఖర్, యనగంటి లాజర్, రాము, పర్శక పుల్లయ్య కందకట్ల వెంకన్న కుంజ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కేకే ఇన్ ఫ్రా డైరీ ఆవిష్కరించిన నయీమ్ ఖురేషి



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)**- ఖమ్మంకు చెందిన ప్రముఖ కన్స్ట్రక్షన్ కంపెనీ అధినేత, సామాజిక సేవకులు డాక్టర్ షేక్ ఖలీల్, డాక్టర్ షేక్ ఖాదర్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీని రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి, కేకే ఇన్ఫ్రాస్ట్రక్చర్ కు చెందిన షేక్ ఖాదర్, వసీమ్ లు సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ వహాబ్, జమీల్, ఉర్దూ ఘర్ కార్యదర్శి మహమ్మద్ షరీఫ్ గారు, జహీర్,ఆపిల్ డైగ్నోస్టిక్ సలీం, బాబుజాని ఖాన్, జమాల్, అమీర్ ఖాద్రి ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం నయీమ్ ఖురేషి తో పాటు లోవక్తలు మాట్లాడుతూ కే కే ఇన్ఫ్రాస్ట్రక్చర్ దినదినాభివృద్ధి చెందాలని, మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

# ఓటర్ జాబితా పై అభ్యంతరాలను రాతపూర్వకంగా తెలపండి

**మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు**

**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీల సమావేశం**



**అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్) -** అశ్వరావుపేట మున్సిపాలిటీ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా ఎలక్షన్ కమిషన్ ఆదేశానుసారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో పురపాలక సంఘ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటర్ జాబితా, ఎన్నికల పోలింగ్ కేంద్రాలు, వార్డుల వారీగా ఓటర్ల వివరాలను ఆయా పార్టీల నాయకులకు అందజేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 9 వరకు ఓటర్ జాబితా పోలింగ్ కేంద్రాలపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న రాతపూర్వకంగా వివరించాలని సూచించారు. ఇందుకు పోలింగ్ స్టేషన్లు మార్చాలని వచ్చిన అభ్యంతరాలపై పరిశీలిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల నాయకులు తుమ్మ రాంబాబు,మెట్ట వెంకటేష్, బి చిరంజీవి, యుఎస్ ప్రకాష్ రావు, బత్తిన పార్థసారథి, చిన్నంశెట్టి సత్యనారాయణ , బూసి పాండురంగారావు, నార్లపాటి శ్రీనివాసరావు, దేగల రామచంద్రరావు, గన్నిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్న సర్పంచ్...



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**- మండల కేంద్రంలోని రుంజా బాలస్వామి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సోమవారం జరిగిన వారి దశదినకర్మ కార్యక్రమంలో సర్పంచ్ లాకావత్ లక్ష్మి, ఉపసర్పంచ్ మారగాని అశోక్ పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మడివి సూర్యం, మాజీ ఎంపీటీసీ బులూరి కృష్ణారెడ్డి, నాయకులు చల్లా రమేష్, చల్లా రాంబాబు, పాద్యా చెన్నారావు, లాకావత్ సత్య, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, ముత్యాల రాము, తదితరులు, పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్ ) -** మండలపరిధిలోని అంకంపాలెం గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రముఖులు ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు,ఎంఎల్ఏ సోదరుడు శ్రీకాంత్,మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం వాణి, అంకంపాలెం సర్పంచ్ మోకాళ్ళ.గురుమూర్తి, పట్వారిగూడెం సర్పంచ్ కూరం అర్జున్ రావు,మాజీ ఎంపీటీసీ సోడెం.గంగరాజు.పా సర్పంచ్ కొమరం శ్యామల, పట్వారిగూడెం ఉప సర్పంచ్ బొల్లికొండ నాగేశ్వరావు,ఆర్లపెంట ఉప సర్పంచ్ కట్టం ప్రసాద్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ పిల్లలకు యూనిఫాం పంపిణీ

**తిరుమలాయపాలెం,**

**సూర్య మేజర్ న్యూస్:-**



అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుకునే చిన్నారులకు క్రమశిక్షణ, పాఠశాల వాతావరణంపై అవగాహన కల్పించేందుకు అంగన్వాడీ టీచర్ కృషి చేయాలని దమ్మాయిగూడెం సర్పంచ్ వీరదాసు వినోద , ఉప సర్పంచ్ ఉన్నం రాజశేఖర్ అన్నారు. సోమవారం ధమ్మాయిగూడెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని చిన్నారులకు యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చిన్న పిల్లలకు కన్నతల్లి తర్వాత అంగన్‌వాడీ టీచరే తల్లి వంటి వారన్నారు. వారిని ప్రేమగా చూసుకుంటూ ప్రాథమిక విద్యను అందించడంలో టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలఅబశ్రీశ్రీని, చిన్నతనం నుంచే బడికి వెళ్లడం అలవాటు చేసుకోవాలనే సదుద్దేశంతో అంగన్‌వాడీ కేంద్రాలు పని చేస్తున్నఅబశ్రీశ్రీట్లు తెలిపారు. పిల్లల్లో క్రమశిక్షణ, చక్కటి నడవడిక నేర్పించే విషయంలో అంగన్‌వాడీ టీచర్లు మరింత బాధ్యతగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఎం నాగేంద్ర, ఐసిడిఎస్ సూపర్వైజర్ కే నాగమణి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి వారి దేవాలయం



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

అయ్యప్పల ఇరుముడి మహో త్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు.ఉదయం ఖమ్మం, శ్రీనివాస్ నగర్ లో గల అయ్యప్ప స్వామి వారి దేవాలయం నందు 16వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ధ్వంసలాపురం లక్ష్మ తిరుపతమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్ కనతాల నరసింహారావు స్వామి యొక్క అయ్యప్ప ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామి వారి కృపకు పాత్రుడైన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు. మరియు పాల్గొన్న కనతాల నరసింహారావు స్వామి యొక్క బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదానికి గురైన దానికి ఆర్థిక చేయూత



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి గ్రామంలో షార్ట్ సర్క్యూట్ తో పానెం ప్రకాశం ఇంటిలోని వస్తువులన్నీ అగ్నికి అహుతై నిరాశ రులయ్యారు. వారికి అండగా వంగా చంద్రశేఖర్ నగదు సహాయాన్ని అందించారు. 2వేల రూపాయల నగదుని అందించి మరికొందరు దాతలు ముందుకు వచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని వంగా చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. పానేం ప్రకాశం సెల్ నెంబర్: 9949421036.

# అందరివాడుకు ఆత్మీయ సన్మానం

**-ఆర్యవైశ్య మహాసభ వేదికగా సేవా సంకల్పం**

**-టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తికి సత్కారం**





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

ఖమ్మం గుట్టల బజార్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయం ప్రాంగణంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యవర్గ సమావేశం, అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి ఆర్యవైశ్య సమాజానికి చెందిన నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి రావడంతో సభకు విశేష ప్రాధాన్యత లభించింది. ఐక్యతే బలమనే భావన సమావేశమంతా ప్రతిధ్వనించింది.సమావేశంలో ఇటీవల ఎన్నికైన గ్రామపంచాయతీ ఆర్యవైశ్య చైర్మన్లు, వార్డు సభ్యులు, చాంబర్ ఆఫ్ కామర్స్, జూబ్లీ క్లబ్, వివిధ దేవాలయాల పాలకవర్గాలకు ఎన్నికైన ఆర్యవైశ్య ప్రతినిధులను వేదికపై ఘనంగా సత్కరించారు. బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ప్రయోజనాలకంటే సమాజ హితానికే ప్రాధాన్యం ఇవ్వాలని, సమిష్టి కృషితోనే ఆర్యవైశ్య సమాజానికి గౌరవం పెరుగుతుందని వక్తలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్ ఎ హెచ్-2843) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తిను ఆహ్వానించి, ꞉అందరి వాడు꞉ గా గుర్తింపు పొందిన ఆయనను సభ వేదికపై ఆత్మీయంగా ఘన సన్మానం చేశారు. నిష్పక్షపాత జర్నలిజంతో ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి స్వరంగా నిలుస్తున్న ఆయన సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. బాధ్యతాయుతమైన మీడియా ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలుస్తుందని నాయకులు స్పష్టం చేశారు.అనంతరం ఆర్యవైశ్య మహాసభ భవిష్యత్ కార్యాచరణపై కీలక చర్చలు జరిపారు. సేవా కార్యక్రమాల విస్తరణ, యువతను సంఘ కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయడం, సాంస్కృతిక విలువల పరిరక్షణ, దేవాలయాల అభివృద్ధి వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటూ సమాజ శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు సాగాలని తీర్మానించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, మహిళా విభాగం నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# వారసత్వ భూమి ఆక్రమణకు కుట్ర

**-కట్టుకుంటున్న ఇంటిని కూల్చేందుకు యత్నం**

**-ఎవ్వరూ సహకరించొద్దంటూ హుకుం జారీ**

**-మీడియా సమావేశంలో న్యాయం చేయాలని వేడుకున్న వృద్ధురాలు**



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

నానమ్మ, తాతయ్యల నుండి వారసత్వంగా వచ్చిన ఇంటి స్థలాన్ని ఆక్రమించుకునేందుకు మంత్రి అనుచరులని చెప్పుకుంటున్న కొంతమంది బెదిరింపులకు గురిచేస్తున్నారని, కట్టుకుంటున్న ఇంటిని కూల్చేందుకు ప్రయత్నించారని, వారి నుండి తనను కాపాడి న్యాయం చేయాలని వైరా పట్టణంలోని బ్రాహ్మణపల్లికి చెందిన వృద్ధురాలు కిలారు పద్మజ కోరారు. సోమవారం ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె తన ఆవేదనను వ్యక్తం చేశారు. బ్రాహ్మణపల్లిలోని సర్వే నెంబర్ 1లో 963 చదరపు గజాలుండగా అందులో వారసత్వంగా, కోర్టు ద్వారా 465 చదరపు గజాల ఇంటి స్థలం వచ్చిందని తెలిపారు. ఆ స్థలాన్ని నా కూతురు మద్దిపాటి చంద్రలేఖకు పసుపు కుంకుమ కింద బహుమతిగా రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చానని తెలిపారు. 2024, జూలై 25న పణితి సైదులు, వడ్డాణపు రాంబాబు, పోటు మధుసూదన్‌రావు, గాదె రమేష్‌రెడ్డి, వడ్డాణపు శ్రీను, చెరుకూరి కోటేశ్వరరావు, ఏవురు సామ్రాజ్యం, ఆమె అల్లుడు వాసు తదితరులు కలిసి మూకుమ్మడిగా నా కూతురుకిచ్చిన స్థలాన్ని ఆక్రమించి ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్న సమాచారం తెలుసుకున్న తాము వచ్చి అడ్డుకున్నామని, తర్వాత కాంపౌండింగ్ చేసుకుని ఇంటి నిర్మాణం చేపట్టామని తెలిపారు. మళ్లీ 2024 సెప్టెంబర్ 2న పైన పేర్కొన్న వ్యక్తులు తమ ఇంటి నిర్మాణాన్ని నిలిపివేయాలంటూ తమపై దాడి చేయగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. కొంత పైసలు ఇచ్చి తమను స్థలం నుండి తరివేయాలని చూస్తున్నారని, బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారి నుండి కాపాడాలంటూ గ్రీవెన్స్‌డేలో, పోలీస్ కమిషనర్కు సోమవారం వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. బెదిరింపులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.

# తల్లంపాడులో ఎన్‌ఎస్‌ఎస్ వింటర్ స్పెషల్ క్యాంప్ ప్రారంభం

**-క్లీన్ అండ్ గ్రీన్ణ కార్యక్రమంతో గ్రామంలో పారిశుధ్యంపై అవగాహన**




**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఎన్ ఎస్ ఎస్ వింటర్ స్పెషల్ క్యాంప్ లో భాగంగా డి ఆర్ ఎస్ కళాశాల ఖమ్మం విద్యార్థిని విద్యార్థులు ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామంలో సోమవారం ఇనాగరేషన్ తదనంతరం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా పల్లెదవకానలో చెత్తనంత ఊడ్చి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లా ఉపాధి కల్పనా అధికారి కొండపల్లి శ్రీరాం మాట్లాడుతూ విద్యతోపాటు సేవా భవాని నేర్చుకోవాలని ఈ క్యాంపు మీకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ టి. నాగేశ్వరరావు క్యాంపు ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల్లో నాయకత్వ లక్షణాలు స్వీయ క్రమశిక్షణ ఈ ఎన్ఎస్ఎస్ ద్వారా అలబడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లంపాడు గ్రామ సర్పంచ్ అంబేద్కర్ మాట్లాడుతూ డి ఆర్ ఎస్ కళాశాల విద్యార్థులు మా గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ క్యాంపు నిర్వహించుకోవడం మాకు చాలా సంతోషాన్ని ఇచ్చిందని మీకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఈ కళాశాల విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అలాగే గ్రామ ఉపసర్పంచ్ అరవింద్ కూడా విద్యార్థిని విద్యార్థులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్లు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, పిఓ లు. భాస్కర్ రెడ్డి మరియు వీ. యాదగిరి సార్లు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి రంగోత్సవ్ పోటీలలో స్మార్ట్ కిడ్జ్ విద్యార్థుల ప్రతిభ












**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

జాతీయ స్థాయి రంగోత్సవ్ హ్యాండ్ రైటింగ్ మరియు కలరింగ్ పోటీలలో స్మార్ట్ కిడ్జ్ పాఠశాల చిన్నారులు ప్రతిభ కనపరిచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన వివిధ తరగతుల విద్యార్థులు 39 మంది జాతీయ పోటీలలో బహుమతులు గెలుచుకున్నారు. విజయం సాధించిన విద్యార్థులకు సోమవారం పాఠశాల కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మెడల్స్ ను అందించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులు లాస్య ప్రియ, వేధన్య, మోక్షత్ కృష్ణ, మనీష్,పునర్వి, యోగితారెడ్డి, ప్రణీత శ్రీ ,జస్విక్, స్వీ కృతి, గాత్రి, అభయ్ కృష్ణ, సాయి స్కందన్, నిరూప, ప్రహాసిని, ధన్విక్, ధాత్రి శ్రీ, కార్తీ సుదీక్ష ,సాయిష్, యక్షత్, వీక్ష, మోక్షశ్రీ, ముబీనలి, చతుర్వేద్,




ఆద్య, సహస్ర, దీపక్, హర్షిత, రిషాన్ జాదవ్, పవిత్ర, యశస్విని లకు మెడల్స్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు రంగోత్సవ్ జాతీయస్థాయి పోటీ లలో మెడల్స్ సాధించి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయం అన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పాఠశాల విద్యార్థులు పలు రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి పోటీలలో బహుమతులు సాధించి పాఠశాల ఖ్యాతిని ఇనుమడింప చేస్తున్నారని పేర్కొన్నారు. చదువుతోపాటు విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడం వలన తమ పాఠశాల విద్యార్థులు ఉన్నత స్థాయి పోటీలలో రాణిస్తున్నారని తెలియజేశారు. ఈ విద్యార్థుల అభినందన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్, సీపీలను కలిసిన టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు

**– పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు**




**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

నూతన సంవత్సరం సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా అదనపు కలెక్టర్ పి . శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు డిసిపి (అడ్మిన్) బి . రామానుజమ్ లను యూనియన్ నాయకులు, పలువురు జర్నలిస్టులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వేరువేరుగా పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పరి పాలన వ్యవహారాలు, శాంతి భద్రతలు, ఇటీవల జిల్లాలో ప్రశాంతంగా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ తీరు పై అభినందనలు తెలిపారు. జిల్లాలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు, జర్నలిస్టులకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే . రామనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకటరావు, జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా నాయకులు తాళ్లూరి మురళీకృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ, ఏగినాటి మాధవరావు, ఏలూరీ వేణుగోపాల్ రావు, గోసుల నాగేశ్వరరావు, గోపాల్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళకు కుట్టు మిషన్ వితరణ

**వైరా సూర్య ఆర్సీ:--**

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం సాయిబాబా మందిరం లో వైరా లయన్స్ క్లబ్అధ్యక్షులు వై. బుచ్చి రామ రావు ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ చేతుల మీదగా ఇందిరమ్మ కాలనీ కి చెందిన నిరుపేద మహిళ కు కుట్టు మిషన్ నుఅందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయితీతో కూడిన కుట్టు మిషన్లను అనేక మందికి అందించామని ప్రతి ఒక్కరు దీన్ని సద్వినియోగం చేసుకొని కుటుంబ పోషణకు తోడ్పడాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు చింతోజు నాగేశ్వరరావు రీజన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు




# సైబర్ కేటుగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– వీఎం బంజర్ ఎస్సై కే. వెంకటేష్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



సైబర్ నెరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వియం బంజారా ఎస్సై వెంకటేష్ అన్నారు. ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమంలో భాగంగా వియం బంజారా బస్టాండ్ లో ప్రయాణికులకు వియం బంజర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, ఉద్యోగాలు, లోన్లు వంటివి ఇప్పిస్తామని ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తే నమ్మవద్దని సూచించారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. డిజిటల్ అరెస్ట్‌లు, ఆన్‌లైన్ మోసాల గురించి అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు జాగ్రత్త వహించాలని తద్వారా ఆర్థిక మోసాలను అరికట్టవచ్చని వివరించారు.

# అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకి చర్యలు తీసుకోవాలి

**: బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.....**

కూసుమంచి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి జిల్లా నాయకులు,వార్డు సభ్యులు గుండా ఉపేందర్ రెడ్డి సోమవారం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్నటువంటి పాత విగ్రహం పోలీస్ స్టేషన్ పక్కన పునః ప్రతిష్టించడంతో సంరక్షణ లేక చుట్టూ పిచ్చి మొక్కలు ఏర్పడి,చెత్తా చెదారంతో నిండి దుర్గంధం వెదజల్లుతుంధని తెలిపారు.దీనికి తోడు ఇష్టారీతిన వాహనాలను అడ్డుగా పార్కింగ్ చేయడంతో అటువైపు వెళ్లే పరిస్థితి లేదని చెప్పారు.అంబేద్కర్ కు నివాళులు అర్పించేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని వెల్లడించారు.తన సొంత నిధులతో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ కాంస్య విగ్రహానికి ప్రధాన కూడలిలో స్థలం కేటాయించాలని ఉపేందర్ రెడ్డి అదనపు కలెక్టర్ కి విన్నవించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మంద చంద్రశేఖర్,టిడిపి నాయకులు అడపా శివ,దామల్ల కోటి,తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకున్న ఐఎన్టీయూసీ నాయకులు...

**- వన దేవతలకు మొక్కులు సమర్పించిన ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ దంపతులు....**

**- పాల్గొన్న సత్తుపల్లి ఐఎన్టీయూసీ నాయకులు తీగల...**



**సత్తుపల్లి-సూర్యా మేజర్ న్యూస్...**

ములుగు జిల్లా , తాడ్వాయి మండలం మేడారంలో తెలంగాణ వన జాతర , తెలంగాణ రాష్ట్రంలో కుంభమేళాగా పిలుచుకునే జాతర వన దేవతలు సమ్మక్క సారలమ్మ అమ్మవార్లకు మొక్కులు సమర్పించిన తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ , ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మరియు కేంద్ర కమిటీ , సింగరేణి అన్ని ఏరియాల నాయకులు.సత్తుపల్లి తీగల క్రాంతికుమార్ ఐఎన్టియుసి నాయకుల తో కలిసి సోమవారం అమ్మవార్లను దర్శించుకున్నారు.కార్మికులు , కుటుంబ సభ్యులు , బంధు మిత్రులు , శ్రేయోభిలాషులపై సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల దీవెనలు ఉండాలని కోరుకున్నామని తెలియజేసిన తీగల క్రాంతికుమార్.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లు త్యాగరాజన్ , నరసింహారెడ్డి , ధర్మపురి , కంపేల్లి సమ్మయ్య , జెట్టి శంకర్రావు , సత్తుపల్లి ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీలు బాలాజీ , పోగుల నాగేశ్వరరావు , నాయకులు ప్రసన్న , సురేష్ , శ్రీధర్ , రషీద్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో బీ.ఆర్.ఎస్ క్ బిగ్ షాక్





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

మంత్రి తుమ్మల నాయకత్వానికి జై కొట్టిన కార్పొరేటర్లుబీ.ఆర్.ఎస్ పార్టీ నుంచి 5 గురు మహిళా కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిక సూర్య ప్రతినిధి ఖమ్మం ఖమ్మం నగరపాలకంలో బిఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది ఆ పార్టీకి చెందిన ఐదుగురు మహిళా కార్పొరేటర్లు సోమవారంహైదరాబాదులో మంత్రి తుమ్మల నాయకత్వంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 12 వ డివిజన్ కార్పొరేటర్ చిరుమామిళ్ళ లక్ష్మ 25 వ డివిజన్ కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ.32 వ డివిజన్ కార్పొరేటర్ డోన్ వాన్ సరస్వతి. 40.వ డివిజన్ కార్పొరేటర్ దాదే అమృతమ్మ. 55 వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణిలకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధునిక ఖమ్మం రూపశిల్పి తుమ్మల నాగేశ్వరరావు సమర్థవంతమైన నాయకత్వం సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రజా పాలనలో ఖమ్మం నగరాన్ని ప్రగతి బాటలో నిలిపేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని పార్టీ మారిన కార్పొరేటర్లు తెలిపారు.

## మధిర రేంజ్‌లో డిఎఫ్ఓ పర్యటన

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



ఖమ్మం జిల్లా అటవీ శాఖాధికారి (డీఎఫ్ఓ) సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఐఎఫ్ఎస్ అటవీ డివిజనల్ అధికారి మంజుల సోమవారం మధిర అటవీ రేంజ్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. మధిర అటవీ రేంజ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనలో అటవీ శాఖ చేపట్టిన పలు అభివృద్ధి పనులు వన సంరక్షణ చర్యలను అధికారులు క్షేత్రస్థాయిలో సమీక్షించారు.



**పర్యటనలోని ముఖ్యాంశాలు:ఎవెన్యూ ప్లాంటేషన్ పరిశీలన:**

రహదారుల వెంట నాటిన మొక్కల పెరుగుదలను అధికారులు స్వయ ంగా తనిఖీ చేశారు. మొక్కల సంరక్షణకు తీసుకుంటున్న జాగ్రత్తలను అడిగి తెలుసుకున్నారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని, సరఫరా క్రమబద్ధంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు.

**బి.టి. రోడ్డు ప్రతిపాదనలు:**

కొత్తపాలెం నుండి గట్ల గౌరారం వరకు ప్రతిపాదించిన బి.టి. రహదారి పనులను అధికారులు పరిశీలించారు. అటవీ చట్ట నిబంధనలకు లోబడి, పర్యావరణానికి ఎటువంటి నష్టం కలగకుండా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని మ్యాపుల ద్వారా క్షేత్రస్థాయిలో చర్చించారు.

**జమాలపురం టెంపుల్ పార్క్:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన జమాలపురం ఆలయ సమీపంలో రూపుదిద్దుకు ంటున్న అటవీ పార్కు పనులను అధికారులు పర్యవేక్షించారు. పర్యాట కులు మరియు భక్తుల సౌకర్యార్థం పార్కును సుందరంగా తీర్చిది ద్దాలని, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

**వన సంరక్షణ సమితి సభ్యులతో ముఖాముఖి:**

పర్యటనలో భాగంగా అధికారులు గుంటుపల్లి గోపవరం వెంకటయ్యపాలెం గ్రామాలకు చెందిన వన సంరక్షణ సమితి సభ్యులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

**జీవనోపాధి కార్యక్రమాలు:**

గ్రామీణ ప్రాంతాల్లో అటవీ శాఖ ద్వారా అందుతున్న జీవనోపాధి పనుల పురోగతిని సమీక్షించారు.

**ఆదాయ మార్గాలు:**

అటవీ ఉత్పత్తుల ద్వారా వి.ఎస్.ఎస్ సభ్యుల ఆదాయాన్ని పెంచే మార్గాలపై చర్చించి, వారికి అవసరమైన అదనపు సహకారం, శిక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు. అడవుల రక్షణలో వి.ఎస్.ఎస్ సభ్యుల పాత్ర కీలకమని ఈ సందర్భంగా అధికారులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మధిర అటవీ రేంజ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# దురాక్రమణ యుద్ధాన్ని నిలిపివేయాలి

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో వెనిజుల దేశంపై అమెరికా అర్ధరాత్రి పూట యుద్ధం చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. కాకర్లపల్లి సెంటర్ లో అమెరికా అధ్యక్షుడు ట్రంపు దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ నిరసన తెలియజేయటం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడిశరత్ మాట్లాడుతూ అమెరికా దేశం వెనుకబడ్డ దేశాలపై, అధిక ఖనిజాలు ఉన్న, చమురు సంపద ఉన్న వెనిజులని ఆక్రమించడం కోసం సంపదపై ఆధిపత్యం కోసమే దాడులను చేస్తూ యుద్ధాలకు పాల్పడుతూ ప్రపంచాన్ని తన గుప్పెట్లో పెట్టుకోవడానికి చేస్తున్న సామ్రాజ్యవాదం ప్రత్యేకంగా పోరాడాలని,వెనుజుల దేశ అధ్యక్షుడు




నికోలాస్ మథురో, తన భార్యను అమెరికా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సామ్రాజ్యవాదం నశించాలి, ప్రపంచ ఆధిపత్యానికి వ్యతిరేకంగా వెనుజుల ప్రజల కు అండగా నిలబడదామనిఅన్నారు అలాగే భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాంటనారాయణ, మణికల వెంకటేశ్వర్లు, పాకాల ప్రకాష్ రావు, ఉప్పువ్వ వెంకటేశ్వరావు, సంజీవరావు, నాగరాజు, సత్తిబాబు, వెంకటేశ్వరావు , ఈశ్వచారి తదితరులు పాల్గొన్నా.

## సింగరేణి,కామేపల్లి మండలాల అర్చకుల ముఖ్యుల సమావేశం..

**-రెండు మండలాల అధ్యక్షడిగా కొత్తలంక కైలాస శర్మ ఏకగ్రీవ ఎన్నిక..**



**సింగరేణి సూర్యా మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి జనవరి 5ఊశ్రీ విజయ విఘ్నేశ్వర అర్చక పర్వత సంఘం సోమవారం కారేపల్లి శివాలయం అర్చకులు సురేష్ నివాసములో సోమవారం మండల అర్చకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రెండు మండలాల అర్చకులు కైలాస శర్మను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కారేపల్లి,కామేపల్లి మండల అధ్యక్షులు కొత్తలంక కైలాష్ శర్మ ఉపాధ్యక్షులు వివి సురేష్ శర్మ సలహాదారులు జై వెంకటేశ్వర శర్మ కోశాధికారి.జి లక్ష్మనారాయణ శర్మ ఆధ్వర్యంలో సోమవారం నూతన కార్యవర్గంలో కోశాధికారిగా కొండపల్లి శ్రీనివాస్ శర్మని ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగింది. ముఖ్య సభ్యులు శ్రీ చల్ల రామ శాస్త్రి.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ తండాలో ఇరుముడి కార్యక్రమంలో వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి జనవరి 5 ఊసింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండా బొడ్రాయి నీటి కుంట వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో గత 41 రోజుల నుండి దీక్ష తీసుకున్న అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇరుముడి కార్యక్రమానికి మాజీ వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దీక్ష తీసుకున్న స్వాములు ఎంతో కఠోర దీక్ష భక్తితో మాల పూలతో ఉంటారని తెలిపారు.ప్రతి ఒక్కరు భక్తి మార్గాన్ని ఎంచుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రావురి శ్రీనివాసరావు,మండల నాయకులు అజ్మీర వీరన్న,గుగులోత్ సురేష్,స్వాములు భూక్య కిషన్ గురుస్వామి,భూక్యా రాంకిషోర్ గుగులోత్ హారు బానోత్ రాజేష్ గుగులోత్ సాయి బానోత్ హున్య మధు స్వామి,కల్యాణ్ బాణోత్ సురేష్ స్వామిలు తదితరులు పాల్గొన్నారు.

# సోనియా, రాహుల్ భజన తప్ప.. దేశ ప్రధానిని గౌరవించడం రాదా?

- విదేశీ సిద్ధాంతానికి బానిసలై.. పక్క పార్టీకి ఃసొత్తుఃలా మారారు.
- పేరు మార్పు కాదు.. ఇది పేదల తలరాత మార్చే చట్టం.
- మోదీకి క్షమాపణ చెప్పాల్సిందే.. లేదంటే సహించేది లేదు.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు పై నెల్లూరి కోటేశ్వరరావు ఆగ్రహం.
- ఖమ్మం జడ్పీ సెంటర్ లో బిజెపి ఆందోళన.



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం ఖమ్మం నగరంలోని జెడ్పీ సెంటర్లో భారతీయ జనతా పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. దేశ ప్రధానిపై కూనంనేని చేసిన వ్యాఖ్యలు ఆయన అజ్ఞానానికి, విదేశీ సిద్ధాంత బానిసత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. భారతీయతను, భారత రాజ్యాంగాన్ని గౌరవించడం చేతకాని కమ్యూనిస్టులు, ఇంకా విదేశీ భావజాలంతోనే బతుకుతున్నారని ఎద్దేవా చేశారు. తాను గాంధీ భక్తుడిని, సోనియా గాంధీ భక్తుడిని, రాహుల్ గాంధీ భక్తుడిని అని కూనంనేని బహిరంగంగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ఒక ఎమ్మెల్యేగా ఉండి, సాటి రాజ్యాంగ పదవిలో ఉన్న ప్రధానిని విమర్శిస్తూ, పక్క పార్టీ నేతలకు సొత్తుగా మారి వ్యక్తి భజన చేయడం అప్రజాస్వామికమని నెల్లూరి ధ్వజమెత్తారు. తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, ప్రధాని మోదీకి కూనంనేని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఃవికసిత్ భారత్ – రోజ్ గార్ ఔర్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్)ః చట్టంపై ప్రతిపక్షలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని నెల్లూరి విమర్శించారు. కేవలం పేరు మార్చారని గగ్గోలు పెడుతున్న సీపీఐ, కాంగ్రెస్ నేతలకు అందులోని విప్లవాత్మక మార్పులు కనిపించడం లేదని ఆక్షేపించారు. గతంలో ఉన్న 100 రోజుల పనిదినాలను ఈ కొత్త చట్టం ద్వారా 125 రోజులకు పెంచి పేదల ఆదాయానికి మోదీ గ్యారెంటీ ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. గ్రామాల అభివృద్ధి ప్రణాళికలు ఢిల్లీలో తయారవుతున్నాయని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, కానీ వాస్తవానికి గ్రామ పంచాయతీలు, గ్రామ సభలే తమ గ్రామానికి కావాల్సిన పనులను నిర్ణయించుకునే పూర్తి స్వేచ్ఛను ఈ చట్టం కల్పించిందని స్పష్టం చేశారు.వ్యవసాయ సీజన్లో కూలీల కొరత వల్ల రైతులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని కేంద్రం గుర్తించిందని, అందుకే విత్తులు నాటే సమయం లేదా కోతల సమయంలో సంవత్సరంలో 60 రోజుల పాటు ఉపాధి పనులను నిలిపివేసే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించిందని నెల్లూరి వివరించారు. దీనివల్ల వ్యవసాయ పనులకు ఆటంకం కలగదని, రైతులు మరియు కూలీల మధ్య సమతుల్యత ఉంటుందని తెలిపారు. అలాగే ఉపాధి హామీ పథకానికి వెన్నెముకగా నిలిచే ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్ల సంక్షమాన్ని దృష్టిలో ఉంచుకుని, వారి శిక్షణ మరియు గౌరవ వేతనం కోసం కేటాయించే



నిర్వహణ వ్యయాన్ని 6 శాతం నుంచి 9 శాతానికి పెంచినట్లు వెల్లడించారు. తద్వారా వారికి సకాలంలో వేతనాలు అందుతాయని, పనిలో నాణ్యత పెరుగుతుందని పేర్కొన్నారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై బురద జల్లడమే పనిగా ప్రతిపక్షలు వ్యవహరిస్తున్నాయని నెల్లూరి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్ణీత సమయంలో పని కల్పించకపోతే నిరుద్యోగ భత్యం, వేతనాలు ఆలస్యమైతే పరిహారం చెల్లించే నిబంధనలను బలోపేతం చేసిన విషయం కూనంనేని తెలుసుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా ప్రతిపక్షలు అబద్ధపు ప్రచారాలు మానుకోకపోతే, బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి ఆరోపణలను తిప్పికొడతారని, జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, నాయకులు సుదర్శన్ మిశ్రా, బండారు నరేష్, వీరవల్లి రాజేష్ , నెల్లూరు బెనర్జీ, రవి రాథోడ్, రవి గౌడ్, గడిల నరేష్ ,కోట మూర్తి, అల్లిక అంజయ్య, మనీ, వంశీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ వార్డ్- బాట

### -పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, వ్యవస్థాపక సభ్యులు దిండిగల



**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–**



ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 8,13,15 వార్డులలో బిఆర్ఎస్ శ్రేణులు వార్డు బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయావార్డుల్లోని ప్రజలతో టిఆర్ఎస్ చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చ జరిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, పార్టీ వ్యవస్థాపన సభ్యులు దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇల్లందు మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించడం జరిగిందని, 50 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం పట్టించుకోని ఇల్లందు బస్ డిపో ను ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరు చేశారని అన్నారు. అదేవిధంగా అధిక మొత్తంలో ఖర్చుపెట్టి దూర ప్రాంతాల కు వెళ్లి డయాలసిస్ చేయించుకుంటున్న బాధితులను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రభుత్వ వైద్యశాల నందు డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయించడం జరిగిందని పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ తో పాటు సిజేరియన్ ఆపరేషన్లను నిర్వహించడానికి ప్రత్యేక వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయించడం జరిగిందని, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వంద పడకల ఆసుపత్రిని కూడా మంజూరు చేయించుకున్నామని, ప్రతి ఇంటికి సంక్షమాన్ని ప్రతి వీధికి అభివృద్ధితో పాటు కరోనా కష్ట కాలంలోనూ కూడా అండగా ఉన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ గులాబీ పార్టీ అని, గుర్తు చేశారు. మహిళకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ మని పెట్టి చార్జీలు రెండింతలు చేశారని విమర్శించారు. రెండున్నర సంవత్స రాలుగా కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏమిటనేది ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించుకొని కోరారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఇల్లందు పట్టణ అధ్యక్షలు మహమ్మద్ అబ్దుల్ జబార్,ఇల్లందు ప్రధాన కార్యదర్శి పరిచూరి వెంకటేశ్వర్లు ,ఇల్లందు పట్టణ మాజీ వార్డ్ కౌన్సిలర్లు, కడకంచి పద్మ, చీమల సుజాత, 8వార్డు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాలడుగు రాజశేఖర్, 13 వార్డు బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు కడకంచి వీరస్వామి,15 వార్డు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కావేటి రమేష్, ఎస్కే ఇమ్రాన్,యువజన నాయకులు నాయకులు గిన్నారపు రాజేష్, చాంద్ పాషా మీర్జా బేగ్,,నెమలి నిఖిల్, కొండు రవికాంత్, బజారు సత్యనారాయణ, ఇల్లందు పట్టణ మహిళ ఉపాధ్యక్షురాలు కొడగండ్ల నారాయణమ్మ, రెహనా, సల్మా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

### -పాత అంజనాపురం పాలకవర్గాన్ని సన్మానించిన నాగాసీతారాములు



**సుజాతనగర్,సూర్య(మేజర్ న్యూస్)**

మండలపరిధిలోని పాత అంజనాపురం సర్పంచ్ ఎట్టి నిర్మల, ఉప సర్పంచ్ స్వరూప రాణి, పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు హాజరైయ్యారు.ఈ సందర్భంగా పాతఅంజనాపురం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పాత అంజనాపురం నూతన సర్పంచ్ గా నిర్మలమ్మ ఎన్నికవ్వడం పట్ల హర్ష వ్యక్తం చేశారు. నిర్మల గెలుపుకు గ్రామస్తులు కృషి చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోతూ అందరికి ఆదర్శంగా నిలవాలన్నారు.

# బాధ్యతండాలో కాంగ్రెస్ పార్టీకి షాక్

### -పువ్వాడ సమక్షంలో బిఆర్ఎస్ లోకి ఉప సర్పంచ్

మండల పార్టీ అధ్యక్షులు వీరు నాయక్ సర్పంచ్ పెంట్యా నాయక్ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు అజయ్ కుమార్ సమక్షంలో నూనావత్ రవి నాయక్ ఉపసర్పంచ్ టిఆర్ఎస్ పార్టీ లోకి సాధారంగా దీ=ా పార్టీ కప్పి మాజీ మంత్రి అజయ్ కుమార్ ఆహ్వానించడం జరిగినది ఈ కార్యక్రమంలో 8వ వార్డు మెంబర్ అయిన మాలోత్ చందర్ . మరియు ఐదవ వార్డ్ మెంబర్ అయిన గుగులోతు చిన్న టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మంగీలాల్ టిఆర్ఎస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షులు నూనావత్ అశోక్ కుమార్ . ఎస్టీ సెల్ నాయకులు దశ్రు నాయక్ గోరియా. లక్ పతి బుచ్చ రవీందర్ రమేష్ బాలు నాయకులు పాల్గొనడం జరిగినది.





నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ...

సూర్య
www.suryaa.com
మంగళవారం 06 జనవరి 2026

# జైత్రం తండా గ్రామంలో అంగన్వాడి సెక్టార్ సమావేశం జరిగింది

## -ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ మూడు జ్యోతి పాల్గొన్నారు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణిటకారేపల్లి జనవరి 5 ఊసింగరేణి మండలంలోని చీమలపాడు సెక్టారు పరిధిలోని జైత్రామ్ తండా గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ఏఎల్ఎంఎస్ సి కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయనైనది. గ్రామపంచాయతీ సర్పంచ్ మూడ్ జయంతి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో గర్భిణీ బాలింతలు 7 నుంచి3 సంవత్సరాల పిల్లల తల్లిదండ్రులు 3 నుండి 6 సంవత్సరాల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు ఆశ వర్కర్ పాల్గొన్నారు. ఈ మీటింగ్ లో గర్భిణీ తీసుకోవలసిన ఆహారం ఆకుకూరలు పోషకాహారం పాలు గుడ్లు పండ్లు మొదలగునవి తీసుకోవాలి గర్భిణీ బాలింతలు ఆరోగ్యలక్ష్మ భోజనము అంగన్వాడి సెంటర్ లోనే భోజనం చేయాలని క్యాల్షియం టాబ్లెట్లు అంగన్వాడి సెంటర్లోనే వేసుకోవాలని ఇంట్లో ఐరన్ టాబ్లెట్లు తప్పకుండా వేసుకోవాలని తక్కువ బరువు ఉన్న ఆరు నెలల నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరికీ సూపర్వైజర్ ఫీడింగ్ ఇప్పించడం జరుగుతుంది. అలాగే వారికి పల్లె దవాఖానాలో డాక్టర్ చూపించి పరీక్షలు నిర్వహించి సూపర్వైజరీ ఫీడింగ్ ఇప్పించడం జరుగుతుంది. అతి తక్కువ బరువు ఉన్న పిల్లలు ఉన్నట్లయితే వారికి ఆకలి పరీక్ష నిర్వహించి ఎన్ఆర్ సికి పంపించాలని ఈ అవకాశాన్ని తల్లులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించినారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూడు జయంతి ఉప సర్పంచ్ పోయినబోయిన నరసింహారావు బానోతు తులసి రామ్ మూడు వీరభద్రం సూపర్వైజర్ ఎం.రమణ అంగన్వాడి టీచర్ భూక్య శారదా,బిందు, వంగాల శ్రీలక్ష్మ స్కూల్ టీచర్లు ఇంద్ర శ్రీలత తదితరులు శ్రీమంతం వేడుకలో పాల్గొన్నారు.

# బహుజనుల లక్ష్యం కోసమే.. లక్ష సైన్యం.. మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి జనవరి 5ఊ తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశంలోని బీసీల సంఖ్య ఎక్కువగానే ఉంని ఆయన అన్నారు. విద్యార్థుల భవిష్యత్తే మా ఆశయంగా రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర లోకల్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కపిల్వాయి దిలీప్ కుమార్,బిసి జేఏసీ తెలంగాణ చైర్మన్,నేత శ్రీ నరగోని అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరిగే మున్సిపాలిటీ, జెడ్పిటీసీ,ఎంపీటీసీ ఎన్నికల్లో రాష్ట్రీయ లోక్ దళ్ పోటీ చేస్తుందని ప్రకటించారు. అదేవిదంగా లక్ష్యం కోసం,లక్షసైన్యం అనే ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని తెలంగాణలో తక్షణమే ప్రార లభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కింద ఒక లక్ష మంది యువతను నియమించి,రిటైర్డ్ ఆర్మీ అధికారుల పర్యవేక్షణలో ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా క్రమశిక్షణ, నిజాయితీ,శారీరక దృఢత్వం పెంపొందించడమే కాకుండా సమాజంలో అవినీతిని నిర్మూలించడం, యువతకు ఉపాధి కల్పించడం,యువ సాధికారత,నైపుణ్య మంత్రిత్వ శాఖ సమన్వయంతో నైపుణ్య శిక్షణ అందించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యలుగా పేర్కొన్నారు. వెనుకబడిన,తరగతులకు (బీసీలకు) చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ముఖ్యంగా రైతుల సంక్షమానికి సంబంధించిన హామీలను, పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరు నెలల్లోగా రైతులు వెనుకబడిన వర్గాలకు ఇచ్చిన హామీలు అమలు కాకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు,నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి భద్రాద్రి కొత్తగూడెం చైర్మన్ ప్రసాద్,కొత్తగూడెం ఆర్ఎల్డి అధ్యక్షులు సతీష్,భువనగిరి అధ్యక్షులు బీరప్ప శ్రీ జానీ, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు డి వై గిరి,ప్రధాన కార్యదర్శులు మడకం ప్రసాద్, నరసింహారావు,జి వెంకటేశ్వర్లు, వెంకటస్వామి,సుధాకర్ పాల్గొన్నారు.

# పెన్షనర్ల అరెస్టులు శోచనీయం

## -పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలి, -ఎస్జిపిఏటి డిమాండ్

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

2024 మార్చి తరువాత ఉద్యోగవిరమణ చేసిన పెన్షనర్లు తమ బకాయిలకోసం ఉద్యమం చేస్తుండగా వారిని అరెస్టులు చేయటం శోచనీయం, వారిని బేషరతుగా విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి)అధ్యక్షులు అర్విణి రాజేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి యంవినరసింగరావు, అదనపు ప్రధాన కార్యదర్శి వి రామమనోహర్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య, ప్రధానకార్యదర్శి రవికుమార్ నేడొక ప్రకటనలో డిమాండ్ చేసారు. 2024 మార్చ్ తర్వాత రిటైర్ అయిన పెన్షనర్లు తమ బకాయిలు కోసం చేస్తున్న ఉద్యమానికిSGPAT పూర్తి సంఘీ భావం ప్రకటిస్తున్నదని, వారికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు సత్వరమే చెల్లించాలని తమ సంఘం డిమాండ్ చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భం గా గత రాత్రి నుండి పోలీసులు ముఖ్యకార్యకర్తలను పోలీసు స్టేషన్ లకు పిలిపించి చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లోద్దని కౌన్సిలింగ్ చేస్తున్నట్టు తెలుస్తున్నది. SGPAT రాష్ట్ర కార్యదర్శి వి. చక్రపాణి (కరీంనగర్),కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సత్యనారాయణ లను నిన్న రాత్రి పోలీస్ స్టేషన్ కు పిలిపించారని,సూర్యపేట జిల్లా కార్యకర్త సుభానీని ససూర్యాపేట పోలీస్ స్టేషన్ లోనే ఉంచటాన్ని ఎస్జిపిఏటి గర్హిస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘంనాయకులు రాజేంద్రబాబు, నరసింగరావు, రామమనోహర్, పరిశపుల్లయ్య, రవికుమార్ లు తెలిపారు. తక్షణమే పెన్షనర్ల జేఏసి నాయకులతో చర్చించి పెన్షనర్ల బకాయిల చెల్లింపు సమస్యకు పరిష్కారం చేయాలని, అదేసమయంలో పెన్షనర్ల ఇతర సమస్యలు పరిష్కరించాలని తాము కోరుతున్నట్లుఅర్విణి రాజేంద్ర బాబు, ఎంవినర్సింగరావు,విరామమనోహర్, పరిశపుల్లయ్య, రాయలరవికుమార్ లు సంయుక్త ప్రకటనలో కోరారు.

# ఎన్నికల సన్నాహక సమావేశం

**వైరా సూర్య ఆర్సి :---**



వైరా మున్సిపల్ ఎన్నికలు సమీపంలో ఉన్నందున సోమవారంభారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు ఆదేశానుసారం వైరా టౌన్ బిజెపి అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో 2026 మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వైరా టౌన్ ప్రభారీ సన్నే ఉదయ్ ప్రతాప్ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరావు విచ్చేసి కార్యకర్తలకు నాయకులకు దిశ నిర్దేశం చేసి వైరాలో ఉన్నటువంటి అన్ని వార్డులందు బిజెపి అభ్యర్థులు పోటీ చేయాలని మొదటిసారిగా వైరా లో బిజెపి జెండా రెపరెపరకలాడాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శినల్లగట్ల ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బండారు నరేష్, మిశ్రా జిల్లా ఆఫీస్ సెక్రటరీ జిల్లాఉపాధ్యక్షులు బండారు నరేష్, జిల్లా నాయకులు చింతనిప్పు రామారావు, షేక్ పాషా వైరా టౌన్ ప్రధాన కార్యదర్శి పళ్ళపాటి వెంకటేష్ యాదవ్, మండల నాయకులు నాయకులు , ఓర్సు శ్రీనివాస్, తాటికొండ సంధ్య, చెరుకూరు కృష్ణారావు, వాంకుడోత్ శ్రీను నాయక్ ,మెరుగు ముత్తయ్య, పాపగంటి నరేష్, కూరగాయలు దిలీప్, మద్దినేని సుభాష్, ఏం ఉదయ్ కిరణ్, ఉమేష్ యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు

# మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సాయం

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



ఖమ్మం కార్పొరేషన్ టూవీలర్ మెకానిక్ సోదరుడు ములకల పల్లి నరేష్ గత 20 సంవత్సరాలుగా మెకానిక్ వృత్తిలో కొనసాగుతున్నాడు గత రెండు నెలల క్రితం కిడ్నీ ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది మరియు డాక్టర్లు సూచనల మేరకు రెండు నెలలు విశ్రాంతి అవసరం అని తెలిపారు అనంతరం నరేష్ యూనియన్ తరపున సహాయ సహకారాలు అందించాలని కోరినారు కమిటీ సభ్యుల సూచనలు మేరకు ఈరోజు పదివేల రూపాయల చెక్కును గౌరవ అధ్యక్షుడు నున్న అప్పారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి లింగన్న బోయిన మురళి గారి చేతుల మీదుగా ములకలపల్లి నరేష్ గారికి పదివేల రూపాయలు చెక్కును అందించినారు ఖమ్మం కార్పొరేషన్ టూవీలర్ మెకానిక్ యూనియన్ కోశాధికారి బల్లి నాగేశ్వరావు గారు మాట్లాడుతూ యూనియన్ లో ప్రతి ఒక్కరికి సభ్యత్వం కలిగి ఉండాలని అదేవిధంగా సభ్యత్వం అమౌంట్ కూడా మెకానిక్ సోదరులు అందరూ సకాలంలో చెల్లించాలని వారు కోరినారు యూనియన్ లో సభ్యత్వం కలిగిన ప్రతి ఒక్క సభ్యుడికి యూనియన్ అండగా ఉంటుందని నాగేశ్వరావు గారు తెలిపారు ఈ కార్యక్రమంలో వంగాల కొండలరావు, తమ్మిశెట్టి వెంకటేశ్వరరావు ,షేక్ సుభాని, మేడిపండు ,దబ్బ మధు, ముజ్జు ,తరుణ్ తదితరులు పాల్గొనారు

# ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దటమే లక్ష్యం...

**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని ఆదర్శ గ్రామంగా భీమవరం గ్రామాన్ని తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తానని భీమవరం సర్పంచ్ వంట్ల రమేష్ తెలిపారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులతో గ్రామాభివృద్ధి సంబంధించిన సమస్యలపై సమావేశాన్ని నిర్వహించి వార్డులు వారిగా సమస్యలను అడిగి తెలుసుకుని రాసుకున్నారు. అదేవిధంగా వాటర్ ట్యాంకుల ద్వారా ఏ ఏ బజారులకు వాటర్ వెళుతుంది ట్యాంకులు యొక్క పరిస్థితిని, సంపులలో నీటి నిల్వ ఉండకుండా చూసే విధంగా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని దానికి అనుగుణంగా పంచాయతీ సిబ్బందికి వివరించడం జరిగిందని తెలిపారు. డ్రైనేజీలు శుభ్రం చేయించడం, రోడ్డు కిరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం చెట్లు నాటించటం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి చైతన్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా అరికట్టుటకు చెక్ పోస్ట్ ఏర్పాటు



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**
ఇసుక అక్రమ రవాణాను నియంత్రణకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా తిరుమలయపాలెం మండల సరిహద్దులో ప్రాంతల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసిన పోలీసు, అధికారులు నిరంతరం పర్యవేక్షస్తున్నారు. తిరుమలాయపాలెం మండలంలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు కాకరవాయి, ముజాహిద్ పురం, సోలిపురం గ్రామ పరిధిలో ఎక్కువగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నందున కాకరవాయి గ్రామంలో ‘పోలీస్ చెక్ పోస్ట్ ‘ ఏర్పాటు చేశారు. తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ నుండి కాకరవాయి, ముజాహిద్ పురం మరియు సోలిపురం గ్రామాలు ఎక్కువ దూరంగా ఉండడంతో ఖమ్మం పోలీస్ కమిషనర్ శ్రీ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఇసుకను అరికట్టేందుకు పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయనైనదని తిరుమలాయ పాలెం ఎస్ఐ కూచిపూడి జగదీష్ తెలిపారు. చెక్ పోస్ట్ నందు మా సిబ్బంది ఎల్లప్పుడూ ఉండి వాహన తనిఖీలు చేయడం జరుగుతుంది. అక్రమ ఇసుక ట్రాక్టర్ల సమాచారం తెలుపుటకు ఈ క్రింది సెల్ నెంబర్ కు కాల్ చేయగలరు. 7981840085 లేదా డయల్ 100 కు ఫోన్ చేయవలసిందిగా, పోలీసు వారు సూచించడం జరిగింది

## పెట్రోల్ బంకులు నిబంధనలు పాటించాలి

**- మెట్రాలజీ అధికారి ప్రవీణ్ కుమార్**



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**
పెట్రోలు బంకుల్ లు నిబంధనలు పాటించాలని వినియోగదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి బి ప్రవీణ్ కుమార్ అన్నారు.మండల కేంద్రంలోని హిందుస్థాన్ పెట్రోలియం బంక్ లో కొలతలు పాటించడం లేదని అందిన ఫిర్యాదు మేరకు ఆయన బంకును సోమవారం పరిశీలించారు. వినియోగదాన్ని ఫిర్యాదుతో శనివారం మధిర సివిల్ సప్లై డిటి ప్రసన్న ఎర్రుపాలెం వచ్చి బంకును పరిశీలించి సోమవారం జిల్లా మెటరాలజీ అధికారి ప్రవీణ్ కుమార్ వచ్చి పరిశీలిస్తారని అప్పటివరకు బంకులో పెట్రోల్ అమ్మ కాల్ చేయవద్దని చెప్పి వెళ్లారు. ఆ ఫిర్యాదు పై సోమవారం జిల్లా మెటరాలజీ అధికారి ప్రవీణ్ కుమార్ వచ్చి బంకులు రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన బంకులో పనిచేసే సిబ్బందితో మాట్లాడుతూ వాహనదారుల పట్ల మర్యాద పూర్వకంగా మలుచుకోవాలని,పెట్రోల్ కొలతల్లో హెచ్చుతగ్గులు లేకుండా చూసుకొని ప్రజలకు మంచి సర్వీస్ అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ ప్రసన్న,రెవెన్యూ సిబ్బంది,హెచ్పి జిల్లా సేల్స్ ఆఫీసర్ ఇస్లావత్ సమ్మయ్య తదితరులు ఉన్నారు.

## అందరికి ఆదర్శం అతని ఆలోచన.....ఆయనే కొక్కిరేణి గ్రామ సర్పంచ్ కర్నాటి రాజేంద్రప్రసాద్



**తిరుమలయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
అతను నడిచే దారి ముళ్ళ బాట కాని దానిని సేవ అనే ఆయుధంతో పూల బాటగా మార్చుకున్న నిత్యాన్వేషి. వెలుగు చీకటిని కష్ట సుఖాలను ఒకేల స్వీకరించే భాస్కరుడు.ప్రజా శ్రేయస్సు మేర ప్రజల్లోకి వెళ్ళి,ప్రజల పక్షన నిలబడి, ప్రజలతో మమేకమై, ప్రజల్లో తాను ఒకడిగా ఉన్నవాడే నిజమైన నాయకుడిగా గౌరవింపబడతాడని స్టాలిన్ అన్నాడు. ఆ మాటలకు కొక్కిరేణి సర్పంచ్ కర్నాటి రాజేంద్రప్రసాద్ సరైన నిదర్శనం.నిరంతర శ్రామికుడిగా ప్రజల బాగోగుల గురించి ఆలోచించి, స్వయంకృషిని అలవర్చుకునే నైపుణ్యం తనతో ఉండేవారిని సమాయాత్తపరచే నాయకత్వం,ఇలాంటి ఎన్నో లక్షణాలు కలిగిఉన్న వ్యక్తి కొక్కిరేణి సర్పంచ్ కర్నాటి రాజేంద్రప్రసాద్. నాయకుడంటే ......తనుగెలుస్తు, అవతలి వారిని కూడా గెలిపించే వాడు నాయకుడు. అలాంటి నాయకుడే కర్నాటి రాజేంద్రప్రసాద్. ప్రజలలో ఉంటు వారి కష్టసుఖాలను పంచుకుంటు,ప్రతీ వ్యక్తి తలలో నాలుకగా మెదులుతు న్నాడు. ఊరిలో అందరిని పలకరిస్తు వారి అభిమానాన్ని చూరగొ న్నాడు.అందరిలా కాకుండాఒక వైపు తన కర్తవ్యాన్ని నెరవేరుస్తూ సమయం దొరికినప్పుడల్లా ప్రజల వద్దకు వెళ్లి వారి పట్ల గౌరవంగా ఉంటు సమస్యలను తీరుస్తు సలహాలిస్తుంటాడు. అందుకే కాబోలు ఏ నాయకుడికి లేని ఆధరణ కర్నాటి రాజేంద్రప్రసాద్ కి ఉంది.ఒకటి కాదు రెండు కాదు వేలాది కుటుంబాలను చేరదీసి ఆర్థికంగా ఆదుకున్నాడు. ఓటు కోసం వచ్చే నాయకున్ని చూసాము కానీ ప్రజలను పట్టించుకునే నాయకున్ని మిమ్మల్నే చూస్తున్నామని. కొక్కిరేణి గ్రామ ప్రజలు అంటున్నారు . అందుకే ఏ నాయకుడైనా కర్నాటి రాజేంద్రప్రసాద్ ముందు బేఖాతరే.సర్వేజనా సుఖినోభవంతు అనే మాట కర్నాటి రాజేంద్రప్రసాద్ ఎప్పుడు అంటుంటారు. అందరు బాగుండాలి అందరిలో నేనుండాలి అంటాడు.విచ్చలవిడిగా డబ్బులు పంచి రాజకీయ పదవులు సంపాదించి, ఓటును నోటుతో కొని నాయకుడు కావాలనే వారు నేటి సమాజంలో కోకొల్లలు. కానీ ఎలాంటి హంగు ఆర్భాటాలకు పోకుండా సొంత డబ్బును కుటుంబ పోషణకు కొంత ఉంచుకొని, మిగతా డబ్బంతా పేదవారికోసం ఖర్చుచేసే గొప్ప మనసున్న మనిషి కర్నాటి రాజేంద్రప్రసాద్ అని ప్రతి గుండె చెబుతుంది.ప్రతి గుడిలో దేవుడు దర్శనమిస్తాడో లేదో తెలియదు కాని ప్రతి పేదవాడి గుండె తలుపులు తడితే కర్నాటి రాజేంద్రప్రసాద్ దర్శనమిస్తాడు.ఎదుటివారు కష్ట పడితే చూడలేని గుండె అతనిది. ఎంతో మంది ఆదర్శంగా తీసుకునే వ్యక్తి ఒక రాజకీయ శక్తిగా ఎదిగి రావాలని అందరి ఆకాంక్ష.ఒక ధైర్యశాలి సేవాగుణం కలిగిన వ్యక్తి కర్నాటి రాజేంద్రప్రసాద్ , చదువుకున్నోడని , వర్గాల ప్రజలు అతన్ని అక్కున చేర్చుకున్నారు.

## మహిళలు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి...

**- బ్యాంకు మేనేజర్ మాధవి.**



**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**
ప్రపంచంలో పోటీ తత్వానికి అనుగుణంగా మహిళలు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ముందుకు వెళ్లాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ బీరాపల్లి శాఖ బ్యాంకు మేనేజర్ మాధవి తెలిపారు. సోమవారం బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై, సైబర్ నేరాల భద్రతపై కళాజాత బృందం ప్రదర్శనలతో పాటల రూపంలో మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాధవి మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు విస్తృతంగా ప్రజలను మోసం చేస్తూ అనేక యాప్ల ద్వారా మోసాలు జరుగుతున్నాయి వాటిపట్ల ప్రజలు, ప్రధానంగా మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకింగ్ సేవలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృందం, ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణ, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారుమహిళలు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి... బ్యాంకు మేనేజర్ మాధవి. ప్రపంచంలో పోటీ తత్వానికి అనుగుణంగా మహిళలు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ముందుకు వెళ్లాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ బీరాపల్లి శాఖ బ్యాంకు మేనేజర్ మాధవి తెలిపారు. సోమవారం బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై, సైబర్ నేరాల భద్రతపై కళాజాత బృందం ప్రదర్శనలతో పాటల రూపంలో మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాధవి మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు విస్తృతంగా ప్రజలను మోసం చేస్తూ అనేక యాప్ల ద్వారా మోసాలు జరుగుతున్నాయి వాటిపట్ల ప్రజలు, ప్రధానంగా మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకింగ్ సేవలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృందం, ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణ, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కమ్మ సంఘం నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :కమ్మ సంఘం నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరావు వ్యవసాయ శాఖ. 2026 నూతన క్యాలెండర్ను ఆయన సోమవారం మినిస్టర్ క్వార్టర్స్ హైదరాబాద్ లో మంత్రి తుమ్మల నాగేశ్వరావు వ్యవసాయ శాఖ ఆవిష్కరించడం జరిగింది.

కార్యక్రమంలో ఖమ్మం కమ్మ సంఘం చావా రాము, వజ్జా శ్రీనివాసరావు , నల్లమల్ల ఆనంద్, నవీన్, స్వరూప రాణి, రవి, తుమ్మలపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## జనవరి 10 లోపు మైనార్టీలు దరఖాస్తులు సమర్పించాలి....

**జిల్లా మైనార్టీ సంక్షమ అధికారి ముహమ్మద్ ముజాహిద్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మైనారిటీల కొరకు ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన, రేవంతన్న కా సహారా పథకాలను ప్రభుత్వం ప్రారంభించిందని, ఈ పథకాల క్రింద అందించనున్న సహాయం కొరకు జిల్లాలోని అర్హులైన మైనార్టీ మహిళలు, ఫకీర్, దూదేకులు జనవరి 10 లోపు ట్రైజూం:7/స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షమ అధికారి ముహమ్మద్ ముజాహిద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం క్రింద వితంతువులు, విడాకులు పొందిన వారు, అనాథలు, అవివాహిత మహిళలకు చిన్న వ్యాపారాల కొరకు ఒక్కొక్కరికి 50 వేల రూపాయలుసహాయం, రేవంతన్నా కా సహారా పథకం క్రింద ఫకీర్, దూదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాల కొరకు ఒక్కొక్కరికి లక్ష గ్రాంట్ అందజేయనున్నట్లు, ఇతర వివరాలకు 9704003002 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా మైనార్టీ సంక్షమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అమలుపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలి...

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-నెల రోజుల వ్యవధిలో 75 శాతం విద్యార్థులు వ్యాఖ్యాల పఠన స్థాయికి చేరుకోవాలి**
**-పిల్లలకు ఫోనెటిక్స్ తో పదాలు చదవడం నేర్పించాలి**
**-ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షంచిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలుపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు, హెడ్ మాస్టర్, పాఠశాల సిబ్బందితో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ (జుజ=) రెండవ దశ కార్యక్రమ అమలుపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పిల్లల పఠన సామర్థ్యం పెంపునకు జిల్లాలో వినూత్నంగా చేపట్టిన ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం మొదటి దశ మంచి ఫలితాలు అందించిందని అన్నారు. పంచాయతీ ఎన్నికల కారణంగా ఈ కార్యక్రమం అమలులో కొంత గ్యాప్ వచ్చిందని, నూతన సంవత్సరంలో ఉపాధ్యాయులు మరింత ఉత్సాహంగా ఈసిఆర్ రెండవ దశ అమలుకు మరింతగా కృషి చేయాలని సూచించారు. మొదటి నెల ఉపాధ్యాయుల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ మేరకు పిల్లల కోసం రెండు రకాల స్టడీ మెటీరియల్స్ సిద్ధం చేశామని, వెనుకబడిన విద్యార్థులకు బేసిక్స్ మరింత బలోపేతం చేసేలా మెటీరియల్, మంచి ప్రగతి సాధించిన విద్యార్థులకు వైవిధ్యమైన పదాలతో కూడిన మెటీరియల్ తయారు చేశామని అన్నారు.ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం రెండవ విడత 45 రోజుల పాటు నిర్వహించాలని, ప్రస్తుతం మనం చేసే కార్యాచరణతో పిల్లలలో పఠన సామర్థ్యం గణనీయంగా పెరుగుతోందని ఆశించారు. ఫిబ్రవరి నెలలో జరిగే ఎఫ్.ఎల్.ఎన్ సర్వే లో మన జిల్లా నుంచి మంచి పురోగతి వస్తుందని అన్నారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం ప్రతి బుధవారం అసెస్మెంట్ తప్పనిసరిగా చేయాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రూరల్, సత్తుపల్లి, చింతకాని, బోనకల్ మండలాలో మంచి ఫలితాలు వస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రతి విద్యార్థి చిన్న చిన్న వ్యాఖ్యలు చదివే సామర్థ్యం కలిగి ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈసిఆర్ ప్రారంభించిన మొదటి వారం కేవలం 11 శాతం స్టూడెంట్స్ మాత్రమే వ్యాఖ్యాలు చదివే సామర్థ్యంతో ఉన్నారని , డిసెంబర్ 28 నాటికి 38 శాతానికి చేరిందని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు జీవిత కాలం ఉపయోగపడే సామర్థ్యాన్ని మనం అందిస్తున్నామని తెలిపారు.రెండవ దశ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలులో పదాలు చదివే సామర్థ్యం ఉన్న పిల్లలు వ్యాఖ్యలు చదివేలా, అక్షరాలను చదివే పిల్లలు పదాలు చదివేలా సామర్థ్య పెంపుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే నెల రోజుల వ్యవధిలో 75 శాతం విద్యార్థులకు వ్యాఖ్యలు చదివే సామర్థ్యం రావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పాఠశాలలో కొనసాగించాలని ప్రతి రోజు ఒక గంట సమయం రీడింగ్ కోసం కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. ఆంగ్ల భాష ఫోనెటిక్స్ బేసిక్ గా ఈ కార్యక్రమం డిజైన్ చేశామని, పిల్లలు బట్టి పద్ధతులలో చదవకుండా ఆ పదాన్ని ఆ శబ్దం ఎందుకు వస్తుందో ఫోనేటిక్స్ తో నేర్చుకోవాలని అన్నారు. అనంతరం కలెక్టర్ ఉపాధ్యాయుల నుంచి ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు ద్వారా వచ్చిన ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైనీ, సియంఓ ప్రవీణ్ కుమార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 12,682 మెట్రిక్ టన్నుల యూరియా లభ్యత...

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లాలో ప్రస్తుతం 12,682 మెట్రిక్ టన్నుల యూరియా లభ్యత ఉందని, ఎటువంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని మండలాల్లో రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్లకు అందుబాటులోకి తీసుకు రావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో 12 వేల 682 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటివరకు రైతులకు 25 వేల 773 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. యూరియా కేంద్రాల వద్ద టెంట్, కుర్చీలు, త్రాగునీరు అన్ని మౌళిక సదుపాయాల కల్పన చేసినట్లు, రైతులు టోకెన్లు పొంది, వాటి ప్రకారం నిశ్చింతగా యూరియా తీసుకొని వెళుతున్నట్లు కలెక్టర్ అన్నారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా 185 కేంద్రాల్లో యూరియా పంపిణీ జరిగినట్లు కలెక్టర్ అన్నారు.జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షస్తోందని అన్నారు. జిల్లాలో యూరియా కొరత లేదని, యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, కావాల్సిన యూరియా జిల్లాలో అందుబాటులో ఉందని తెలిపారు. ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# లైంగిక వేధింపుల నిరోధక చట్టం కట్టుదిట్టంగా అమలు...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-పోష్ యాక్ట్ 2013 పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
లైంగిక వేధింపుల నిరోధక చట్టం కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పోష్ యాక్ట్ 2013 పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పిఅబశ్రీశ్రీ. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 క్రింద పని ప్రదేశాలలో మహిళలను వేధింపులకు గురి చేయడం నేరం క్రింద పరిగణించాలని తెలిపారు. 10 మంది కంటే ఎక్కువ సిబ్బంది పని చేసే కార్యాలయాల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.అంతర్గత ఫిర్యాదుల కమిటీలో 50 శాతం మహిళలు ఉండాలని అన్నారు. 10 మంది కంటే తక్కువ సిబ్బంది ఉన్న కార్యాలయాల్లో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే కలెక్టరేట్ ఆధ్వర్యంలోనీ కమీటీకి ఫిర్యాదు చేయాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో కాకుండా ఫ్యాక్టరిలు, వాణిజ్య సంస్థలు, ప్రైవేట్ సంస్థలలో అంతర్గత ఫిర్యాదు కమీటీలను నెల రోజుల లోపు ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో 50 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.చిల్డ్రన్ హోమ్ లో ఉండే అనాథ పిల్లలకు సంబంధిత కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఆరోగ్యశ్రీ కార్డు ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా అధికారులతో కలిసి లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 కు సంబంధించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా సంక్షమ అధికారిణి వి. విజేత, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ. శ్రీనివాసరావు, డి.హెచ్.ఈ.డబ్ల్యూ సమ్రీన్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

# ఫ్లాగ్ షిప్ కార్యక్రమాల వివరాలను రెగ్యులర్ గా అప్ డేట్ చేయాలి...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-సిబ్బంది హాజరు బయో మెట్రిక్ విధానంలో నమోదు చేయాలి**
**-ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై జిల్లా అధికారులతో సమీక్షంచిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఫ్లాగ్ షిప్ కార్యక్రమాల వివరాలను రెగ్యులర్ గా అప్ డేట్ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షంచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలు, సన్న బియ్యం, రేషన్ కార్డులు, ధాన్యం కొనుగోలు మొదలైన వివిధ కార్యక్రమాల అమలు వివరాలను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నిర్ణీత గూగుల్ షీట్ ప్రొఫార్మలో ప్రతి శుక్రవారం అప్ డేట్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను జనవరి 9 వరకు డిస్పోజ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి దరఖాస్తును అటెండ్ చేయాలని, మన పరిధిలో లేని దరఖాస్తులను సంబంధిత కార్యాలయాలకు బదిలీ చేయాలని, నిబంధనల ప్రకారం చేయలేని దరఖాస్తులను కారణాలు తెలుపుతూ తిరస్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లో దరఖాస్తులు పెండింగ్ పెట్టవద్దని కలెక్టర్ అన్నారు. ఎన్ఎస్పీ క్వార్టర్స్ స్థితిగతులపై నివేదిక అందించాలని అన్నారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ లైన్ తరలింపు కోసం డీడీ చెల్లించినా కూడా పనులు ప్రారంభం కావడం లేదని, విద్యుత్ శాఖ అధికారులు పనులు వేగవంతం చేయాలని అన్నారు. చింతకానిలో నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు 3 ఎకరాల స్థలం గుర్తించాలని అన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో అన్నప్రసాద వితరణ..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని ప్రముఖ శైవా క్షత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్కరించుకొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, మహాన్యాస రుద్రాభిషేకాలు, నాగ హారతి కార్యక్రమాలు నిర్వహించారు. అన్నప్రసాద వితరణను సీతారామ ప్రాజెక్ట్ హెచ్ఈసి వారు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ/ పాలకమండలి చైర్మన్ మల్లెల నరసింహారావు పర్యవేక్షణలో ప్రతి సోమవారం ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అన్న ప్రసాద వితరణ చేసే భక్తులు 9959108107 ను సంప్రదించి ముందుగా పేరు నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

# పెండింగులో ఉన్న ఆర్థిక బిల్లులను వెంటనే విడుదల చేయాలి

### టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు



**ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** 2024 సంవత్సరం నుండి ఉద్యోగవిరమణ పొందిన ఉపాధ్యాయుల,ఉద్యోగుల పెన్షనరీ ప్రయోజనాల విడుదల కోసం నేడు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంలో ఉపాధ్యాయులను, ఉద్యోగులను ఉదయం ఇంటివద్దనే అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ లలో నిర్బందించారు.పెండింగులో ఉన్న ఆర్థిక బిల్లులను విడుదల చేయకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలకు పిలుపునిచ్చిన ఉద్యోగులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు ఓ ప్రకటనలో ఖండించారు.వారిని వెంటనే పోలీస్ స్టేషన్ ల నుండి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగులో ఉన్న బిల్లులను, డీఏలను విడుదల చేయాలని కోరారు.

# ప్రధాని మోడీపై ఎమ్మెల్యే వ్యాఖ్యలు సరైనవి కావు

### బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**కొత్తగూడెం సూర్య(మేజర్ న్యూస్)–** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని భద్రాద్రి కొత్తగూడెం బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తు ఆయన క్యాంప్ ఆఫీస్ ను ముట్టడిస్తున్న బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర జిల్లా మండల ముఖ్య నాయకులను అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక బాధ్యతాయుతమైన ఎమ్మెల్యే పదవిలో ఉండి, దేశ ప్రధాని నరేంద్రమోదీపై కూనంనేని వాడిన భాష అత్యంత దురదృష్టకరమని వ్యక్తం చేశారు. కనీస సంస్కారం లేకుండా మాట్లాడటం వారి నైతిక పతనానికి అద్దం పడుతోందన్నారు. ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు గౌరవంగా చూస్తున్న తరుణంలో, ఇక్కడి నాయకులు ఇలాంటి నీచమైన విమర్శలు చేయడం దేశ ప్రతిష్టను దిగజార్చడమేనన్నారు. రాజకీయ ఉనికి కోసం మోదీని తిట్టడం మానకపోతే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని తెలిపారు.

# పాల్వంచ గురుకుల పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు.

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –** పాల్వంచలోని గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్ల కోసం నిర్వహించినటువంటి కౌన్సిలింగ్ కి విద్యార్థులు తల్లిదండ్రులు సకాలంలో హాజరైయ్యారని కళాశాల ప్రిన్సిపల్ అన్వేష్ తెలియజేసారు. అర్హత కలిగిన విద్యార్థులను ఎంపీసీ విభాగంలో పూర్తిగా నింపివేయబడినవి. బైపీసీ విభాగంలో ఇంకా 29 సీట్లకు అవకాశం ఉందని అయన తెలియజేశారు.

# ఖమ్మం నగరంలో ఐదులక్షల గొంతుకలు రణన్నినాదం

**ఈనెల 18న ఖమ్మంలో చారిత్రాత్మక సభ**

**కమ్యూనిస్టు ఉద్యమానికి దిశానిర్దేశం వందేళ్ల ముగింపు ఉత్సావాలు**

**పోరాటాలు, త్యాగాలతో నిండిన సిపిఐ వందేళ్ల చరిత్ర**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా**

**మూడోరోజు లక్ష్మదేవిపల్లి మండలంలో ఉత్సాహంగా ప్రచారజాతా**







**లక్ష్మదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 18న ఖమ్మం నగరంలో సిపిఐ శతవసంతాల ముగింపుసభ ఐదు లక్షల గొంతుకలు రణన్నినాదమని, భవిష్యత్తు ప్రజా పోరాటాలకు ఖమ్మం సభ ప్రేరణగా నిలవబోతోందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. ఖమ్మం వహిరంగ సభ విజయంతంకోసం సిపిఐ జిల్లా సమితి చేపట్టిన ప్రచారజా జాతా మూడోరోజైన సోమవారం లక్ష్మదేవిపల్లి మండలంలో జరిగింది. మండలంలోని అనిశెట్టిపల్లి, సీతారాంపురం గ్రామ సెంటర్లలో జరిగిన సభల్లో సాబీర్ పాషా మాట్లాడారు. వందేళ్ల కమ్యూనిస్టు చరిత్రను కేవలం జ్ఞాపకంగా కాకుండా భవిష్యత్ పోరాటాలకు పునాది చేయాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఐ శతాబ్ద కాల చరిత్ర ప్రజల కోసం చేసిన త్యాగాలు, పోరాటాలతో నిండి ఉందని ఆయన అన్నారు. కార్మికులు, రైతులు, పేదల హక్కుల కోసం కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాడుతోందని పేర్కొన్నారు. దేశంలో పెరుగుతున్న అసమానతలు, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు అవసరమని పిలుపునిచ్చారు. ఈనెల 18న జరిగే బహిరంగ సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి ప్రజలు దండుగా కదలిరావాలని ఆయన కోరారు. ఈ సభ కమ్యూనిస్టు ఉద్యమానికి దిశానిర్దేశం చేసే చారిత్రాత్మక సభగా నిలవబోతోందని అన్నారు. ప్రచారజాతలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్ రావు, చంద్రగిరి శ్రీనివాసరావు, ఫహీయం, దీటి లక్ష్మపతి, అజిత్, నూనావత్ గోవిందు, జర్పుల ఉపేందర్, బిబి, సపావట్ రవి, జలీల్ పాషా, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో 7.4 కేజీల గంజాయిని పట్టుకున్న ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** ఒరిస్సా నుంచి పాల్వంచకు బైక్‌పై తీసుక వస్తున్న 7.4 కేజీల గంజాయిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ టీమ్ సోమవారం పట్టుకున్నారు.పాల్వంచ పట్టణ శివారు కేశవాపురం పంచాయతీ కార్యాలయం ఎదురుగా రోడ్డుపై ఎన్ఫోర్స్‌మెంట్ టీమ్ ఎస్సై శ్రీహరి రావు సిబ్బంది తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీలలో అనుమానాస్పదంగా కనిపించిన బైక్‌పై గంజాయితో పరువుపోతున్నా వారిని పట్టుకున్నారు.నిందితుల నుంచి 7.4 కేజీల గంజాయితో పాటు బైక్‌ను మూడు సెల్ ఫోన్లను ముగ్గురు వ్యక్తులను పాల్వంచ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.ఈ కేసులో గొల్లపల్లి చిరాకుపల్లికి చెందిన సాంబశివరావు, భూక్య శ్రీహరి, పోతుల చిన్నలను అరెస్టు చేసి స్టేషన్‌లో అప్పగించారు.గంజాయిని పట్టుకున్న టీమ్‌ను ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్ రావు, అసిస్టెంట్ కమిషనర్ జి. గణేష్, ఏఈఎస్ తిరుపతి అభినందించారు.పట్టుకున్న గంజాయి విలువ రూ. 3.50 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు.

# బొగ్గు ఉత్పత్తిలో యంత్రాలు అదనపు శక్తి





### జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–** బొగ్గు ఉత్పత్తిలో యంత్రాలు అదనపు శక్తిగా మారతాయని ఏరియా జి ఎం దుర్గం రాంచందర్ అన్నారు. మణుగూరు ఏరియా పికే ఓసి బేస్ వర్క్ షాప్ లో సోమవారం భారీ యంత్రాలను ప్రారభించారు.గతంలో పారిశ్రామిక ప్రగతి అంతగా లేని కాలంలో బొగ్గు ఉత్పత్తి కేవలం కార్మికుల శ్రమ శక్తి మీద ఆధారపడి జరిగేదన్నారు. ప్రస్తుత కాలంలో బొగ్గు ఆధారిత పరిశ్రమలు విద్యుత్ ఉత్పాదక కేంద్రాలు పెరిగాయ కాబట్టి వాటి అవసరాలు తీర్చేలా డిమాండ్ కు తగ్గ బొగ్గు ఉత్పత్తి జరుగాలంటే కేవలం శ్రామికుల కృషి సరిపోదు కాబట్టి సింగరేణి యాజమాన్యం డిమాండ్ కు తగ్గ బొగ్గు ఉత్పత్తి చేసేందుకు తక్కువ కాలంలో తక్కువ సంఖ్యలో కార్మికులతో ఎక్కువ ఉత్పత్తి చేసేందుకు గాను శ్రమ శక్తికి యాంత్రిక శక్తికి జోడించి బొగ్గు ఉత్పత్తిలో అద్భుత ఫలితాలు సాధించడం జరుగుతుందన్నారు.అదే క్రమంలో పికేఓసి అవసరాలు తీర్చేందుకు గాను భారత్ యెర్త్ మువేర్స్ లిమిటెడ్ (బిఈఎంఎల్) కు రూ.5,95,57,142.96(ఐదు కోట్ల తొంభై ఐదు లక్షల యాభై ఏడు వేల నూట నలభై రెండు రూపాయిల తొంభై ఆరు పైసలు) వెచ్చించి రెండు మోటార్ గ్రేడర్లను కొనుగోలు చెయ్యడం జరిగిందన్నారు. రహదారుల మరమ్మతుకు మోటార్ గ్రేడర్ ఎంతగానో ఉపయోగపడుతూ బొగ్గు ఉత్పత్తికి పరోక్షంగా సహాయ పడుతాయి కాబట్టి వీటిని నిబంధనలకు అనుగుణంగా జాగ్రత్తగా నడుపుకుంటు సకాలంలో మెంటైన్ చేయడం ద్వారా వీటి జీవిత కాలాన్ని పెంచాలని సూచించారు.ఈ సంవత్సరం మణుగూరు ఏరియాలో అధిక వర్షపాతమున్న నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యలను సాధించుటకు కొంత వెనుకబడినామని రానున్న మూడు మాసాల కాలంలో మణుగూరు ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యలను సాధించుటకు సమిష్టిగా పనిచేసి యంత్రాల పని గంటలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని ఉత్పత్తి లక్ష్యలను సాధించాలని జి ఎం కోరారు. కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం బి. శ్రీనివస చారి, పీఓ పికేఓసి ఎం. శ్రీరమేశ్, ఏఎస్ఓ డి. వెంకట రామారావు , ఏజిఎం(ఐఈడి) సిహెచ్. రాంబాబు, డిజిఎం(పర్సనల్)ఎస్. రమేష్, ఇంచార్జ్ ఏరియా ఇంజినీర్ వీరభద్రుడు, డిజిఎశీ ఎం. అనురాధా, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్, ప్రాతినిధ్య సంఘం నాయకులు అబ్దుల్ రవూఫ్, డిజిఎం (ఓసి స్టోర్స్) రామకృష్ణ , ప్రాజెక్ట్ మేనేజర్ సౌరభ్ సుమన్ , ఓసీ–2 మేనేజర్ సురేశ్ , ఏరియా సెక్యూరిటీ అధికారి . శ్రీనివాస్ , ఇతర ఉన్నత అధికారులు, అధికారులు, సంక్షమ అధికారి వంశీ కృష్ణ, బిఈఎంఎల్ అధికారులు, టీస్ వర్క్ షాప్ ఆపరేటర్లూ, టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ శతపసంతాలు వేడుకల సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయండి

### సీపీఐ కార్యకర్తలను కంటికిరెప్పల కాపాడుకుంటాం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 18వ తారీఖున ఐదు లక్షల మందితో ఖమ్మంలో జరిగే సిపిఐ శతవసంతాల వేడుకల సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సమావేశం విజయవంతంకై నిర్వహించిన సిపిఐ జీపు జాత కార్యక్రమం ఆదివారం సాయంత్రం మండల కేంద్రానికి చేరుకున్నది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో సిపిఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సమస్యలపై నిత్యం పోరాడుతూ సిపిఐ పార్టీ ప్రజలలో నాలుక వలె ఉంటూ గత 100 సంవత్సరాల నుండి ప్రజాధరణ పొందుతున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. సిపిఐ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. సిపిఐ పార్టీ చేసే కార్యక్రమాలకు ఆకర్షితులై కుంజ బుచ్చయ్య, బొమ్మెర్ల లాలయ్య జిల్లా కార్యదర్శి సాబీర్ పాష గారి చేతుల మీదుగా సిపిఐ లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సరిరెడ్డి పుల్లారెడ్డి, కల్లూరు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య, మున్నా లక్ష్మ కుమారి, వరక అజిత్, నాయకులు కొమరం హనుమంతు, ఎస్. షాహిద్, శ్రీనివాస్, సాహెబ్, కుమార్, సమీర్, బచ్చల రామయ్య, లక్ష్మయ్య, షబ్బీర్, నాసిర్, మాస్ లైన్ నాయకులు ఈసం శంకర్, తెల్లం రాజు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ప్రచారజాతాకు స్వాగత పలుకుదాం

### గుండెపిన్ని వెంకటేశ్వర్లు

### 18న ఖమ్మం సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని పార్టీ శ్రేణులకు పిలుపు



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** సీపీఐ వందేళ్ల ఉత్సవాల ముగింపు సభకు జూలూరుపాడు మండల పరిధి గ్రామాల్లోని సిపిఐ పార్టీ శ్రేణులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల పార్టీ కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.సోమవారం నిర్వహించిన సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వందేళ్ల ముగింపు ఉత్సవాలు ఈ నెల 18న ఖమ్మంలో జరగనున్నాయని గుండెపిన్ని పేర్కొన్నారు. సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా సారథ్యంలో 3న చర్లలో ప్రారంభమైన ప్రచారజాత 7వ తేదీ బుధవారం జూలూరుపాడు చేరుకుంటుందని,సిపిఐ ప్రచార జాతకు స్వాగతం పలకాలని కోరారు.సీపీఐ పార్టీ కార్మిక, విద్యార్థి, రైతు, మహిళా, వ్యవసాయ కార్మిక, యువజన ప్రజా సంఘాలను నిర్మించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటలు నిర్వహించిందన్నారు. సీపీఐ నిర్వహించిన పోరాటాలను త్యాగాలను నేటి యువతరానికి గుర్తు చేస్తూ ఈనెల 7న జూలూరుపాడుకు ప్రచారజాత చేరుకుంటుందని జూలూరుపాడు మండల కేంద్రంలో ప్రచారజాత నిర్వహించే సభను జయప్రదం చేయాలని గుండెపిన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా,సీపీఐ నాయకులు ఎల్లంకి మధు,సిరిపురపు వెంకటేశ్వర్లు,వల్ల మల్ల సామేలు,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యాస రోశయ్య,దేవినేని రాము,చలగొండ్ల సతీష్,యలమద్ది సాయికృష్ణ, ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి ఉసురు తీసేందుకే పేరు మార్పు

### పోరాటాల ఫలితంగా వచ్చిన చట్టాన్ని మారుస్తామంటే చూస్తూ ఊరుకోబోము



**ములకలపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** ఎన్నో పోరాటాల ఫలితంగా పేదలకోసం తీసుకువచ్చిన ఉపాధి చట్టాన్ని పేరు మార్చి క్రమంగా ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేస్తే ఊరుకోబోమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం ఎన్నో పోరాటాల ఫలితంగా ఎర్రజెండాల నాయకత్వాన తిండైనా పెట్టండి, పనైనా చూపండి అని దేశ ప్రజలు ప్రభుత్వం పై అనేక సంవత్సరాలు పోరాటాలు చేస్తే ఈ కరువు రోజుల్లో వలసలు పోలేమని ఉద్యమించిన ఫలితంగా పేదలకు అండగా వున్న ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం జి రామ్ జి పేరుతో చట్టాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తోందని, అట్లాగే భారత స్వతంత్ర పోరాటానికి నాయకత్వం వహించిన మహాత్మా గాంధీ పేరును ప్రభుత్వ పథకాలకి ఉండకుండా, దశల వారీగా గాంధీ పేరును రూపుమాపే పనిలో బీజేపీ ప్రభుత్వం వున్నదని అన్నారు అట్లనే చేసుకుంటూ పోతే దేశ ప్రజలు తిరుగుబాటు చేసే రోజు వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, ఉకంటి రవికుమార్, రావుజా, నిమ్మల మధు, అమల, ఆదినారాయణ, రామూర్తి, శ్రీరాములు, దేవేందర్, రాఘవయ్య, లక్ష్మ నరసయ్య, ప్రసాద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేడు గిరిజన లంబాడి సర్పంచ్,ఉప సర్పంచ్ లకు సన్మానం

### ఎస్ పి బి.రోహిత్ రాజ్ ను ఆహ్వానించిన జి ఎల్ఎస్ జేఏసీ



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో కొత్తగూడెం క్లబ్ వేదికగా నూతనంగా ఎన్నికైన గిరిజన లంబాడి సర్పంచ్,ఉప సర్పంచ్ లకు గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని జిల్లా ఎస్ పి బి.రోహిత్ రాజ్ ని సోమవారం జి ఎల్ఎస్ జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, బృందం కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శాలు ,బొ ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్పీని కలిసి వారిలో జి ఎల్ఎస్ జాక్ అధికార ప్రతినిధి భట్టు జుంకిలాల్,జనరల్ సెక్రటరీ బర్మావత్ హరి నాయక్,సునావత్ రాంబాబు తదితరులు ఉన్నారు.

# క్రమశిక్షణకు క్రీడలే బలం

### అట్టహాసంగా ప్రారంభమైన బెటాలియన్ స్పోర్ట్స్ - గేమ్స్



**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్) –** క్రమశిక్షణకు క్రీడలు ఒక బలమవ్వాలని, అది ఐక్యతకు వేదిక కావాలని అడిషనల్ కమాండెంట్ బి. వెంకటేశ్వర రెడ్డి అన్నారు. చాతకొండలోని 6వ బెటాలియన్ హెడ్క్వార్టర్స్‌లో బెటాలియన్ వార్షిక స్పోర్ట్స్ – గేమ్స్ మీట్ 2025–26ను సోమవారం ఘనంగా ప్రారంభమైంది. కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు, అడిషనల్ కమాండెంట్ బి.వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఈ క్రీడోత్సవాన్ని నిర్వహించారు. పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజు క్రీడలను ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో ప్రతి కంపెనీకి చెందిన క్రీడాకారుల కంటింజెంట్లు కవాతులో పాల్గొని గౌరవ ముఖ్య అతిథికి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమాండెంట్ మాట్లాడుత క్రీడలు పోలీస్ సిబ్బందిలో శారీరక దృఢత్వం, మానసిక ఉత్సాహం, జట్టు భావనను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, పోటీ తత్వం మరింత మెరుగుపడతాయని తెలిపారు. అలాగే ఈ వార్షిక క్రీడలు బెటాలియన్ సిబ్బందిలో ఐక్యతను బలపరుస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ క్రీడలలో బెటాలియన్‌లోని అన్ని కంపెనీలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటుకున్నారు. ఈ క్రీడా కార్యక్రమాలకు అసిస్టెంట్ కమాండెంట్లు డి. శ్రీనివాసరావు,_.శంకర్, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు బెటాలియన్ పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### కొత్తగూడెంలో పలు డివిజన్లలో ఆత్మీయ సమ్మేళనాలు

### ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి తో కలిసి పాల్గొన్న నాగాసీతారాములు , దేవీప్రసన్న





**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో నూతన డివిజన్లు అయినటువంటి 16 ,17,18, 24,51,52 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆళ్ల మురళి అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఈ సమ్మేళనాలలో ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి తో పాటు టిపిసిసి జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు,డిసిసి అధ్యక్షురాలు దేవి ప్రసన్న పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని పలు సూచనలు చేస్తూ ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన కొనసాగుతుందని అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. కార్పొరేషన్ ఎన్నికలలో అందరం సమిష్టిగా కృషిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు కోనేరు. చిన్ని, ఏనుగుల అర్జున్ రావు, నాగేంద్ర త్రివేది, మేరెడ్డి.జనార్ధన్ రెడ్డి,జె వివిఎస్ చౌదరి, ఐఎన్ టి యూసి నాయకులు రజాక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వస్త్రలంకరణ వేడుకల్లో పాల్గొన్న సున్నం నాగమణి దంపతులు



**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని పార్కెలగంటి గ్రామంలో కుంజా దావీద్ – పార్వతి దంపతుల కుమార్తె తేజశ్రీ , కుమారుడు ప్రణయ్ కుమార్‌లకు నూతన వస్త్రలంకరణ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి– సున్నం సత్యనారాయణ దంపతులు పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాకా శివ, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)- సీఎం కప్ క్రీడా పోటీలను జిల్లాలో విజయవంతంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణపై క్లస్టర్ ఇన్చార్జిలు , ఎంఈఓలు , డీఈవో , డిపిఓ సంబంధిత శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందించడమే సీఎం కప్ క్రీడా పోటీల ప్రధాన లక్ష్యమని తెలిపారు. సీఎం కప్ క్రీడా పోటీలు ఐదు దశలుగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.గ్రామ పంచాయతీ స్థాయి పోటీలు ఈ నెల 17 నుండి 22 వరకు, మండల స్థాయి పోటీలు ఈ నెల 28 నుండి 31 వరకు, నియోజకవర్గ స్థాయి పోటీలు ఫిబ్రవరి 3 నుండి 7 వరకు, జిల్లా స్థాయి పోటీలు ఫిబ్రవరి 10 నుండి 14 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నాలుగు దశల పోటీల్లో గెలుపొందిన విజేతలు రాష్ట్ర స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొనే అర్హత పొందుతారని చెప్పారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఫిబ్రవరి 19 నుండి 26 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు వివరించారు.గ్రామస్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణ కోసం జిల్లాను 77 క్లస్టర్లుగా విభజించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామీణ స్థాయిలో కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో పోటీలు సక్రమంగా నిర్వహించేందుకు ఎంఈఓలు, సీఆర్పీలు, పంచాయతీ సెక్రటరీలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులను భాగస్వాములుగా చేసుకుని క్రీడలను విజయవంతం చేయాలని సూచించారు.నియోజకవర్గ స్థాయిలో వాలీబాల్, ఖో-ఖో, కబడ్డీ క్రీడలతో పాటు ఫుట్‌బాల్ పోటీలను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే జిల్లా స్థాయిలో వివిధ రకాలైన మొత్తం 21 క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు.గ్రామీణ ప్రాంతాలలో సీఎం కప్ క్రీడా పోటీలపై విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాలని, క్రీడల్లో పాల్గొనదలచిన వారు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేలా అవసరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్రీడాకారులు తమ వివరాలను అధికారిక వెబ్‌సైట్ లేదా 'సీఎం కప్ ' మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పాల్గొనే ప్రతి క్రీడాకారుడికి ప్రభుత్వం సర్టిఫికేట్లు అందజేస్తుందని అన్నారు.పోటీల నిర్వహణకు అవసరమైన మైదానాలను సిద్ధం చేయాలని, ప్రతి గ్రామంలో కనీసం రెండు మైదానాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక మైదానాన్ని బాలుర పోటీలకు, మరో మైదానాన్ని బాలికల పోటీలకు వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గ్రామ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు మండల స్థాయికి, మండల స్థాయి నుంచి గెలుపొందిన వారు నియోజకవర్గ స్థాయికి, అక్కడి నుంచి జిల్లా స్థాయికి, అనంతరం రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ వివరించారు. సీఎం కప్ క్రీడా పోటీల్లో విద్యార్థులు, యువకులతో పాటు అన్ని వయసుల క్రీడాకారులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని క్రీడాప్రియులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.

# గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సాంఘిక, సంక్షమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జి.సునీత**







ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ సాంఘిక సంక్షమ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ములకలపల్లి ప్రభుత్వ సాంఘిక సంక్షమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జి.సునీత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరంలో 5వ తరగతి నుంచి 9వ తరగతులలో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు 5వ తరగతి ప్రవేశం కొరకు ఈ నెల 21వ తేది లోపు దరఖాస్తులు చేసుకోవాలని వెల్లడించారు. విద్యార్థులు కుల, ఆధార్, జన్మదిన ధ్రువీకరణ పత్రాలతో పాటు రెండు పాస్ పోర్ట్ ఫోటోలతో ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఒక్కొక్క పాఠశాలకు 60 సీట్లు ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 22వ తేది ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# టేకులపల్లికి చేరిన సిపిఐ జీపు జాత



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు ముగింపు వేడుకలు ఈనెల జనవరి 18న ఖమ్మం పట్టణంలో ఐదు లక్షల మందితో జరుగు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ జీపు జాత చర్ల మండలం ప్రారంభమై ఆళ్ళపల్లి, గుండాల, ఇల్లెందు మీదుగా సోమవారం టేకులపల్లికి చేరుకుంది. ఈ జీపు జాత కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ ప్రధాన కార్యదర్శి ఎస్క్ సాబీర్ పాషా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజా పోరాటాలకు పురిటి గడ్డయిన ఖమ్మం పట్టణంలో భారీ బహిరంగ సభ వేలాదిగా తరలిరావాలని కోరారు. టేకులపల్లి మండల కేంద్రంలో భారీ స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా నాయకులు మల్లికార్జునరావు, గుగులోతు రామ్ చందర్, అయిత శ్రీరాములు, ఎజ్జు భాస్కర్, లక్ష్మణ్, సతీష్, సోనీ, విజయలక్ష్మ, కృష్ణవేణి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాను సందర్శించిన రాష్ట్ర స్థాయి నిపుణుల అప్రైజల్ కమిటీ





కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)- ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కొత్తగూడెం ఏరియా నందు రాష్ట్ర స్థాయి నిపుణుల అప్రైజల్ కమిటీ సభ్యులు డాక్టర్. ఎ. వెంకట రాజశేఖర్, డాక్టర్. సరిత సజ్జ, దినేష్ కుమార్ భరద్వాజ్ అండర్‌గ్రౌండ్ బొగ్గు గనికి మంజూరైన పర్యావరణ అనుమతుల (ఈసీ కండిషన్స్) అమలును పరిశీలించుటకు కమిటీ సందర్శనకు విచ్చేశారు.ఈ సందర్భంగా ముందుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఎస్ఈఏసీ బృందం వారికి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం వారు పద్మావతి ఖని మేనేజర్ కార్యాలయంలో బొగ్గు ఉత్పత్తి, రవాణాకు సంబంధించిన మ్యాప్లను పరిశీలించారు.పద్మావతి ఖని మేనేజర్ బొగ్గు ఉత్పత్తి, రవాణాను వివరాలను వివరించడం జరిగింది. అనంతరం వారు అండర్ గ్రౌండ్ నందు బొగ్గు ఉత్పత్తి చేయు పని ప్రదేశాలను సందర్శించడం జరిగింది. ఆ తర్వాత పద్మావతి ఖనిలో ప్లాంటేషన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం వారు వీకే కోల్ మైన్ సమీపంలోని ఎకో పార్క్ ను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలెం రాజు తో పాటు జనరల్ మేనేజర్ (ఎన్విరాన్మెంట్), బి. సైదులు, రాష్ట్ర స్థాయి నిపుణుల అప్రైజల్ కమిటీ సభ్యులు డాక్టర్.ఎ. వెంకట రాజశేఖర్, డాక్టర్. సరిత సజ్జ, దినేష్ కుమార్ భరద్వాజ్ ఎస్ఓటు జిఎం జి.వి. కోటిరెడ్డి, సిహెచ్. అజాయే, పీసీబీ (స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు), ప్రాజెక్ట్ ఆఫీసర్ వీకే కోల్ మైన్స్ ఎం.వి. నరసింహారావు, పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్ మహతో, మేనేజర్ డాక్టర్. ఎం.వి.ఎన్ శ్యామ్ ప్రసాద్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం కల్వర్టును ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు ,కొత్తగూడెం జాతీయ ప్రధాన రహదారిలోని టేకులపల్లి మండల పరిధిలో గల ఆరోమైలు తండా వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కల్వర్టును ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. టేకులపల్లి ఎస్ఐ. ఏ. రాజేందర్ కథనం ప్రకారం. మండలంలోని తొమ్మిదవ మైలు తండా కు చెందిన గుగులోతు. అశోక్(30) రోళ్ళపాడు గ్రామం నుండి తమ సొంత గ్రామమైన 9వ మైలు తండా గ్రామానికి బైక్ పై వస్తుండగా ,ఆరోమైలు సమీపంలో బైక్ అదుపుతప్పి, కల్వర్టును ఢీకొనడంతో తలకు బలమైన గాయాలు కావడంతోఅక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. భర్త, జ్యోతి దంపతులకు ఒక్కడే కుమారుడు.గత సంవత్సరంలో అశోక్ కు వివాహం జరిగిందన్నారు. మృతుని భార్య ఆరు నెలల గర్భిణీ. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, శవ పరీక్ష నిమిత్తం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరెయ్యాలి







ఎంపీ రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో భారీ చేరికలు

కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) : కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మూడు రంగుల జెండా ఎగురవేయాలని ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి కోరారు. సోమవారం కొత్తగూడెంలోని 14వ, 19వ,30వ, 29వ,55వ, 56వ,58వ,59వ డివిజన్ల లోని వివిధ ప్రాంతాలలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సన్నాహక సమావేశాలలో మాట్లాడారు. దీనిలో భాగంగా ఎంపీ సమక్షంలో రామవరంలోని 15వ డివిజన్ లో యువనాయకుడు రావుల సాయి కాగ్రెస్ పార్టీలో చేరారు. సాయికి ఎంపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాలని, నిస్వార్థంగా సేవ చేయాలని, ప్రజల మెప్పు పొందేలా శ్రమించాలన్నారు. త్వరలో జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను తప్పక గెలిపించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా కొత్తగూడెం వ్యాప్తంగా అన్ని డివిజన్లో సన్నాక సమావేశాలు నిర్వహించి కాంగ్రెస్ కార్యకర్తలను దిశా నిర్దేశం చేయాలని నాయకులను కోరారు. ప్రజా పాలనలో ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలన్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మెరుగైన ఫలితాలు సాధించడంలో కార్యకర్తలు, నాయకులు చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. అదే జోషతో రానున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ వశం కావాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగసీతారాములు, జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ, ఆళ్ళ మురళి, నాయకులు ఐఎన్టీయుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్, మండే వీరహను మంతురావు,, కాంగ్రెస్ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# రామవరం ప్రధాన రహదారికిరు వైపుల ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేయాలి

**ఎంపీ కి వినతి పత్రం అందించిన కాంగ్రెస్ నేత ఆకునూరి సుప్రియ**



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- జిల్లా కేంద్రమైన కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం లో ప్రధాన జాతీయ రహదారి కిరువైపులా ఫుట్పాత్లు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకురాలు ఆకునూరి సుప్రియ కోరారు. సోమవారం కొత్తగూడెంలో పర్యటిస్తున్న ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి కి వినతిపత్రం అందించారు. కొత్తగూడెం నుండి విజయవాడ వైపు వెళ్లే రహదారిలోని కార్మిక ప్రాంతమైన రామవరం లో రోడ్డు కిరువైపులా పాదచారులు నడిచే విధంగా ఫుట్పాత్లు లేకపోవడం వల్ల అనేక దపాల్ గారు రోడ్డు ప్రమాదాలు జరిగి పాదజారులు మృత్యువాత పడుతున్నారని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. అంతేగాక జనవరి 1వ తారీకున జరిగిన ఘోర మైన రోడ్ యాక్సిడెంట్ వల్ల రామవరం కు చెందిన మహిళ చనిపోవడం జరిగిందని,ఇంతకు ముందు అనేక సార్లు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. దీని దృష్ట్యా రామవరం లోని నేషనల్ హైవే ఇరు వైపుల ( విజయవాడ నుండి కొత్తగూడెం హైవే రోడ్డు ) ఫుట్పాత్ లేకపోవడం వలన రామవరం ప్రజలతో పాటు ముఖ్యంగా చుట్టుప్రక్కల ప్రాంత ప్రజలు రోడ్డుపై నడవటం వలన తరచూ ఆక్సిడెంట్లకు గురవుతున్న కారణంగా ఆగిపోయిన ఫుట్ పాత్ నిర్మాణం త్వరగా పూర్తి చేసేటట్లు అధికారుల దృష్టికి తీసుకుపోవాలి అని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డికి అందించిన వినతిపత్రంలో కోరారు.దీనికి స్పందించిన ఎంపీ వెంటనే సంబంధిత అధికారికి లెటర్ ఫార్వర్డ్ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెల్లం పురుషోత్తం, అయూబ్, రవి, శ్రావణ్, కున్ను, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# వెనుజులకు మద్దతుగా ప్రజానీకం ఏకమవ్వాలి

**అమెరికా గుత్తాధిపత్యాన్ని ఖండిద్దాం...**

**సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ, ప్ల కార్డులతో నిరసన.**



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) - వెనిజుల దేశ అధ్యక్షుడిని నిర్బంధించడం అమెరికా కండ కావరాన్ని సూచిస్తుందని, అమెరికా చర్యలను వ్యతిరేకిస్తూ, వెనుజులకు అండగా ప్రతి మనిషి నిలబడాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యం లో సోమవారం ప్లే కార్డ్స్ తో నిరసన తెలియజేయడం జరిగింది. సిఐటియు కార్యాలయం నుండి బస్టాండ్ వరకు సిఐటియు నాయకులు కార్యకర్తలు కార్మికులు ప్రదర్శన నిర్వహించి బస్టాండ్ సెంటర్లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మంద నర్సింహారావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి మాట్లాడుతూ వెనిజుల అధ్యక్షునిపై ఆధారం లేని ఆరోపణలు చేస్తూ,అక్రమంగా మధురో దంపతులను నిర్బంధం చేశారన్నారు.వెనిజులలో అపారమైన చమురు నిక్షపాలు ఉన్నాయని,వీటిపైన అమెరికా ఆధిపత్యం కోసం గత అనేక సంవత్సరాలుగా చేస్తున్న అన్ని రకాల ప్రయత్నాలను వెనిజుల గట్టిగా అడ్డుకున్నదని,ఆర్థిక,రాజకీయ ఆంక్షలను సైతం లెక్క చేయకుండా వెనిజుల తన దేశ ప్రజల ప్రయోజనాల కోసం నిలబడిందని అన్నారు.అమెరికా కి లొంగకుండా గతం లో అధ్యక్షుడుగా ఉన్న హ్యూగో చావేజ్ ధైర్యంగా నిలబడ్డారని,ఆ వారసత్వాన్ని మధురో కొనసాగిస్తున్నారని అన్నారు.అంతర్జాతీయ న్యాయ సూత్రాలని,చట్టాలను ఉల్లంగిస్తూ,నియంతృత్వ వైఖరిని అమెరికా కలిగి తన మాట వినని దేశాలపై అనేక రూపాలలో దాడి చేసిందని అన్నారు.ఈ దాడి పై మన దేశ ప్రధాన మంత్రి నోరు విప్పలేదని, భారత వైఖరిని స్పష్టం చేయలేదన్నారు. దేశం పైన దాడి చేయడం అనాగరికమని,అమెరికా కండ కావారంతో చేసిన దాడి సామ్రాజ్యవాదానికి పరాకాష్ట అన్నారు.తక్షణమే మధురో దంపతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమం లో సిఐటి కొత్తగూడెం పట్టణ కన్వీనర్ భూక్య రమేష్, సిఐటి నాయకులు సామ్యూల్, నందిపాటి రమేష్, మహమ్మద్ జలాల్, ఎస్ ఎస్ రాజు,రాజారావు , సురం ఐలయ్య, వై వెంకటేశ్వరరావు , నిహారిక లక్ష్మ, విజయ్, రామ్ కోటి, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

**సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే పాయం వినతి**



మణుగూరు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) - పినపాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గానికి సంబంధించిన కీలక సమస్యలు, అభివృద్ధి అవసరాలపై విస్తృతంగా విన్నవించారు. పులుసుబొంత ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయాలని, అలాగే భూపతిరావుపేట, చింతల బయ్యారం, అన్నారం ప్రాంతాల్లో గోదావరి ఆధారిత ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించారు. అదే విధంగా కిన్నెరసాని నదిపై ఎత్తిపోతల పథకాలు, జిల్లేరు వాగు, మల్లన్న వాగు, ఏడు మేకల వాగులపై సాగునీటి పథకాలు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు.పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా టేకులపల్లి మండలంలో ఉన్న ఐసిడిఎస్ ప్రాజెక్టును విభజించి, గుండాల, ఆళ్లపల్లి మండలాలను కలిపి కొత్త ఐసిడిఎస్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా టేకులపల్లి పీఏస్ సర్కిల్ పరిధిలో ఉన్న ఆళ్లపల్లి మండలాన్ని గుండాల సర్కిల్‌లో కలపాలని విజ్ఞప్తి చేశారు.నియోజకవర్గంలో ఫారెస్ట్ అనుమతులు లేక నిలిచిపోయిన అభివృద్ధి పనులకు తక్షణమే అటవీ శాఖ అనుమతులు మంజూరు చేయాలని, అలాగే భవిష్యత్ అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతులు సులభంగా ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరారు.విద్యారంగ అభివృద్ధిలో భాగంగా కరకగూడెం, ఆళ్లపల్లి మండలాల్లో కొత్త ప్రభుత్వ జూనియర్ కాలేజీలు మంజూరు చేయాలని, ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతం కోసం సారపాక, మొండికుంట, రామానుజవరం ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.అదేవిధంగా గత అనేక సంవత్సరాలుగా అటవీ ప్రాంతాల్లో సాగు చేసుకుంటున్న గిరిజన మరియు రైతులకు పోడుపట్టాలు మంజూరు చేయాలని, వారి జీవనోపాధి భద్రతకు చర్యలు తీసుకోవాలని వివరించారు.పినపాక నియోజకవర్గంలో ఉన్న పలు కీలక సమస్యలు, అభివృద్ధి అవసరాలను సమగ్రంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.

# పద్మావతి ఖని మైన్‌ను సందర్శించిన కోల్ క్వాలిటీ ఆర్గనైజేషన్ బృందం



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- ప్రభుత్వ రంగ సంస్థ అయినా సింగరేణి కొత్తగూడెం ఏరియా లోని పద్మావతి ఖని మైన్ ను కోల్ క్వాలిటీ ఆర్గనైజేషన్ బృందం సోమవారం సందర్శించారు.పద్మావతి ఖని మైన్ నందు అన్యువల్ కోల్ గ్రేడ్ వెరిఫికేషన్ కొరకు కోల్ క్వాలిటీ ఆర్గనైజేషన్ బృందం సందర్శించారు. ప్రతి సంవత్సరం ఉత్పత్తి అవుతున్న బొగ్గు నాణ్యతను తనిఖీ లో భాగంగా కోల్ క్వాలిటీ ఆర్గనైజేషన్ బృందం సందర్శించి పద్మావతి ఖని మైన్‌లో ఉత్పత్తి అవుతున్న బొగ్గు నాణ్యతను మేనేజర్ ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు అండర్ గ్రౌండ్ మైన్ కి వెళ్ళి బొగ్గు ఉత్పత్తి చేయు ప్రదేశాలకు వెళ్ళి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ (సీసీఓ), దుర్గ ప్రసాద్, (డీజీఎం) కోల్ క్వాలిటీ కంట్రోల్, కార్పొరేట్, కే.ఎస్.ఎన్ రాజు, డీజీఎం (కోల్ క్వాలిటీ కంట్రోల్), కొత్తగూడెం ఏరియా, ఏజెంట్ పద్మావతి ఖని రామ్ భరోస్ మహతో, మేనేజర్ డాక్టర్. ఎం.వి.ఎస్ శ్యామ్ ప్రసాద్, క్వాలిటీ కంట్రోల్ ఇంచార్జి శ్రావణ్ కుమార్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అభినందన సభను జయప్రదం చేయండి

**యువజన విభాగం అధ్యక్షులు రవి ప్రసాద్**



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ఉపసర్పంచులకు ఈ నెల 7 న జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగే అభినందన సభను విజయవంతం చేయాలని మణుగూరు బి ఆర్ ఎస్ యువజన విభాగం అధ్యక్షులు భోశెట్టి రవి ప్రసాద్ కోరారు.అభినందన సభకు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ రానున్నారని తెలిపారు. జిల్లాలోని మాజీ శాసనసభ్యులు, అన్ని మండలాల అధ్యక్షులు, టౌన్ పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసిలు, సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, విద్యార్థి, యువజన నాయకులు, మాజీ వార్డు సభ్యులు, మహిళా నాయకులు, ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ఉద్యమకారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై అభినందన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థుల నుండి డబ్బు వసూలు చేయడం సమంజసం కాదు

**టిడిపి నాయకులు ముద్రగడ వంశీ**

ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) -ప్రైవేట్ పాఠశాలలలో స్కూల్ డే నిర్వహణ కోసం విద్యార్థుల నుండి డబ్బు వసూలు చేయడం సమంజసం కాదని టిడిపి నాయకులు ముద్రగడ వంశీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యా సంస్థల పై అధికారులు విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. స్కూల్ డే అనేది ఆ స్కూల్ ప్రతిష్ట పెంచుకోవడానికి యాజమాన్యాలు నిర్వహించే కార్యక్రమమని, దీనికి విద్యార్థుల వద్ద నుండి డబ్బులు వసూలు చేయడం ఏమిటని ప్రశ్నించారు.వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూల్స్ వారికి వచ్చే లాభాల నుండి ఖర్చు చేయాల్సి ఉండగా విద్యార్థుల పై భారం మోపడం సరైంది కాదన్నారు. దీని పై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.